Reg. No. 1479. ఆదివారము విడిపత్రిక అణా

# ఆంధ్రపత్రిక

Founder: K. NAGESWARA RAO Editor: S. SAMBHU PRASAD

Vol. 1. Andhra Patrika, Madras, Sunday, 14-3-43 No. 40

రష్యాయుద్ధం:

## ఖార్కోవుకొరకు ఘోరపోరాటం

—(:)—

### స్థితి విషమంగావున్నదని రష్యను ప్రకటన

స్మాలెన్స్కుపైకి రష్యను పురోగమనం

లండన్, మార్చి 13:—

ఖార్కోవుకు పశ్చిమమున పట్టణపరిసరములలో దారుణముగా యుద్ధము జరుగుచున్నదనియు ఒకభాగమున జర్మనులు సోవియటుశ్రేణిలో నిన్న నొచ్చుకొని పోయినట్లును రెడ్ స్టారుకు వార్త అందినది. అచ్చట పరిస్థితి విషమముగా నున్నదని ప్రావ్దా వర్ణించినదని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాసెను.

జర్మనులకు అత్యధికమైన నష్టము కలిగి నప్పటికిని ఖార్కోవుకు దగ్గరగా సమీపించ గలిగినట్లు యిటీవల వార్తలు తెలుపుచున్నవి. నగరము క్రింది భాగమున డానెట్సునదిని దాటటానికి జర్మనులు గావించిన అన్ని యత్నాలు యింతవరకు భగ్నమైనవి. నది తూర్పు ఒడ్డున ఆయావుపట్టు స్థానాలలో అమర్చబడ్డ రష్యను ఫిరంగులు ఆ నది జాబయత్నించిన జర్మను టాంకుల ప్రయత్నములను భంగపరచెను.

#### ఖార్కోవుకై తీవ్ర పోరాటము

ఖార్కోవుకై "స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం" మరొకటి చెలరేగుచున్నది. జర్మనులు పట్టణపు రక్షణలను ఛేదించుటకు అధిక సంఖ్యాకముగా టాంకులను సైనికులను పోరులో ఉరికిస్తున్నారు.

ఖార్కోవుకు దక్షిణమున 11 జర్మను టాంకులను రష్యనులు నాశనంచేసి సుమారు 800 మంది జర్మనులను చంపిరి. దీనిని బట్టి చూస్తే జర్మనులు ఖార్కోవు నగరము ఉత్తర పశ్చిమ భాగాలు వారి చేతిలో నున్నవని గావించిన ప్రకటన నిరాధారమని గ్రహించ వచ్చును.

#### ఉగ్రమగు విమానదాడులు

యుద్ధంవల్ల శిథిలమైయున్న యీ నగరమున లుఫ్ట్‌వాఫ్ విమానాలు అతిఉగ్రముగా బాంబు చేస్తున్నవి. తమ కంటె ఎక్కువ సంఖ్యాబలముగల జర్మనులతో సోవియట్లు పట్టుదలతో పోరాడుచున్నారు. దక్షిణ భాగమున పలుచోట్ల జర్మనులు ఒకే కాలమున వందటాంకులు ఉరికించి యుద్ధం చేశారు. పరిస్థితి విషమముగా నున్నట్లు ప్రావ్దాపత్రిక వార్త తెలుపుచున్నది.

#### రష్యను పురోగమనం

400 మైళ్లు ఉత్తరముగా జర్మనుల ముఖ్యస్థానమగు స్మాలెంస్కుపైపు టిమొషెంకోసేనలు తూర్పునుండి వాయవ్యము నుండియు పురోగమనం సాగిస్తున్నవి.

#### రష్యను ప్రకటన

రష్యనుప్రకటన యిట్లు తెలుపుచున్నది. వియాజ్మా పశ్చిమముగా సోవియటు సేనలు ముందుకుసాగుతూ అనేక జనావాసములను పట్టుకొనెను. ఒకచోటమాత్రం శత్రుసేనలు మనసేనలను అటకాయించ యత్నించెను. కాని తరువాత మనసేనలు వారిని చుట్టుముట్టి పేశేపరిస్థితి కలిగినందున శత్రుసేనలు వెనకకు తగ్గెను. కొంత యుద్ధసామగ్రి మన వశమయ్యెను. కెమన్స్కాగ్రామంలో ఖైదీలైయుండిన 1500 సోవియటు సైనికులు జర్మనులనుండి విడుదల చేయబడిరి. బైలీకి దక్షిణంగా జర్మనుల ప్రతిఘటనను భగ్నం చేసి సోవియటు సేనలు కొన్నిస్థలాలు పట్టుకొనెను. రష్యనులు స్మాలెంస్కుకు 80 మైళ్ళదూరమున నున్నారు.

వియాజ్మాను వదలక ముందు ఆ పట్టణమును జర్మనులేనిభముగా సర్వనాశనము చేసిరో మాస్కో రేడియో యీ దినము వివరించెను. చరిత్రాత్మక భవనాలు సినిమాలు మ్యూజియము అన్ని నాశమొనర్చబడెను.

#### ఓరెల్‌వద్ద స్థితి

లండన్, మార్చి 14:—

ఓరెల్‌వద్ద మంచుగడ్డలు కరుగుటకు ప్రారంభమగుటవల్ల అక్కడి యుద్ధచర్యలకు కొంతచిక్కు ఏర్పడినదా? విస్తు జర్మనుకు పశ్చిమమున పైరతి భాగమున సోవియటు పురోగమనం ఊర్ధ్వతి తగ్గలేదు. గత 24 గంటలలో సోవియట్లు విశాలముఖమున ముందుకు సాగి అనేకజనావాసములను పట్టుకొన్నారు.

## రాజకీయ ఖయిదీలను చూచుటకు

—(:)—

### శాసనసభ్యులకు అనుమతి

భారతశాసనసభలో తీర్మానం

ఢిల్లీ, మార్చి 13:—

"చెరసాలలకు వెళ్లి ఖయిదీలను చూచుటకు భారత అసెంబ్లీ భారత కౌన్సిలుసంఘముల సభ్యుల కందరికిని హక్కు వుండవలెను. ఇప్పుడు ఖయిదీలకు చాలా యిబ్బందులు కలుగుచున్నవనియును వారికి చాలానిరోధముల నేర్పరచిరనియును తెలియుచున్నది. వీటిని తొలగించవలెను. అంగులకు భారతశాసనసంఘముల సభ్యులు చెరసాలలకు వెళ్లగలిగినచో వారు ఖయిదీల స్థితిగతులను స్వయముగా చూచుటవలనను వారి నడిగి తెలుసుకొనుటవలనను యీ యిబ్బందులను నిరోధములనుగురించి యిండియా దొరతనమునకును రాష్ట్రీయ దొరతనములకును తెలియజేసెదరు. వీటిని తొలగించవలెనని దొరతనములవారిని కోరెదరు. గనుక యిండియాదొరతనమువారు యీహక్కులను భారతశాసనసంఘముల సభ్యులకందరికిని ఇయ్యవలెను."

అనే తీర్మానము - నుపపాదించుట కనుమతి నియ్యవలెనని టి. టి. కృష్ణమాచారిగారు భారత అసెంబ్లీ అధ్యక్షుని కోరిరి. అధ్యక్షుడు అనుమతి నిచ్చెను.

#### సవరణ

"ఇప్పుడు చెరసాలలలో నున్నవారిలో యుద్ధములో మిత్రమండలికి భారతీయులు సహాయము చేయవలెనన్న అభిప్రాయము కలిగియున్నవారి నందరిని వెంటనే వదలి వేయవలెను. ఇందునిమిత్తము భారతశాసనసంఘములసభ్యులును యితర నాయకులును చెరసాలలకు వెళ్లి రాజకీయనాయకులతోను, డెటినియ్యులతోను మాటలాడుటకు ఇండియా దొరతనమువారు రంగీకరించవలెను. ఇండియా దొరతనమువారి రిపుడైనను యిట్టిపద్ధతి నవలంబించవలెను" అనే సవరణను యీతీర్మానమునకు అనుబంధముగా పండిత నీలకంఠదాసుగారు రూపపాదించెదరు.

#### ఫిలిప్సుగారు హైదరాబాదు వెళ్లుట

బౌరంగబాదు, మార్చి 13:—

రాజు వెట్టుగారిప్రతినిధి విలియం ఫిలిప్సుగారు నేడు సాయంకాలము బౌరంగబాదు నుండి రక్కసు హైదరాబాదుకు వెళ్లి 9.

---

## విజయానికి, సుస్థిరశాంతికి

—(:)—

### అన్నిమిత్రరాజ్యాల సహకారం అగత్యం

పత్రికా ప్రతినిధుల సభలో ఈడెన్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 13:—

వాషింగ్టనులో బ్రిటిషు రాయబారి కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఈడెన్‌గారు ఇట్లా చెప్పారు:- మనబలాన్ని మనం తెలుసుకుంటున్నప్పుడు శత్రువుకుగూడా ఇప్పుడిప్పుడే దాన్ని చూపిస్తున్నాం. అయినా మనంకష్టించి కృషిచెయ్యవలసిన భారం ముందు చాలాఉంది. విజయాన్ని చూరగొనేముందు మనమార్గం దీర్ఘమై, కంటకప్రదమై, భంగపాట్లతోనూ, అపజయాలతోనూ నిండియున్నమాట నిజం. ప్రాచ్య, ప్రతీచిదిశల్లో శాంతిని నెలకొల్పే సుందర ఇని తప్పవు.

#### శాంతికి పునాది

సుస్థిరమైన శాంతికి అమెరికా, బ్రిటను, రష్యా, చైనా రాజ్యాల సహకారం అత్యవసరం. ఇది ఏ కొందరికోసమో ప్రత్యేకించి జరిగేది గాక మిత్రరాజ్యాలన్నీ ఈ సహకార బంధంలోకి వచ్చేట్లు చూడాలి.

#### జాగ్రత్త పడాలి

ఈ దఫా జర్మని, జపాను వ్యవహారం సుదరకుండా వాళ్లు మళ్లీ విజృంభించకపూర్వమే మనం అప్రమత్తులమై యుండాలి. ఇటలీ సమస్య అంతపెద్దదికాదు. ఈ సమస్యను మనం పరిష్కరించుకుంటే రాజనీతి వైదుష్యాన్ని మనం ప్రదర్శించినట్లౌతుంది. ఈ సందర్భంలో జర్మనీని ఆదర్శంగా తీసుకోమని నేను చెప్పను. క్రొత్తప్రభుత్వాన్ని ఏర్పరచి దేవుళ్లపై భారం వేయటం నుంచిదికాదు. జర్మనీ, జపాను విషయమై గూడా మనం జాగ్రత్తపడాల్సివుంది.

#### రష్యా - బ్రిటను సంబంధం

ఇటలీసమస్య జర్మనీ - జపాను సమస్యవంటిది. ఎందుకుకావన్నానంటే ఇది చాలకాలంగా ఉండినదే. రష్యా - బ్రిటను ఒడంబడిక ఇరుదేశాలకు గట్టి పునాదిని చేసింది. ఐరోపాఖండాని కిది ముఖ్యమైనది. ఇది మనలో మనకు పరస్పరం నమ్మకం కలగడానికి, ఆ నమ్మకం ముందు నిలవటానికి తోడ్పడుతోందనీ, ఇకముందు గూడా తోడ్పడగలదని సందేహంలేకుండా చెప్పవచ్చు.

విమానయానం యుద్ధానంతరం శత్రుత్వానికి దోహదం చేసే బదులు పరస్పర మైత్రత్వాన్ని పెంపొందించగలదని ఆశిస్తున్నాను.

ఉత్తరాఫ్రికాసమస్యను ప్రస్తావిస్తూ చిక్కులు వచ్చినపుడు మన రాజకీయవేత్తలాకచోట చేరి సహేతుకమైన ఒక పరిష్కారాన్ని ఎందుకు సాధింపరాదో నా కర్థం గావటంలేదు.

రష్యా-పోలండు సరిహద్దుల విషయమై ప్రశ్నరాగా "విరోధదేశాలకు ముందు ఎల్లాంటి సరిహద్దులుండాలి అనే విషయం నిర్ణయించే సమయం ఇదికాదు. అంతవరకు మనం రాలేదు".

అక్షరాజ్యాలను పూర్తిగా నాశనమొనర్చటానికి స్వతంత్ర ఫ్రెంచివీరులంతా ఒక త్రాటిపై నిలచెట్లు కృషి చెయ్యటం ఘనకార్యం జర్మనీ పేచముడచటానికి జిగాలీ, బిరోనీనాన్లు, ఫ్రెంచివారంతా ఏకం గావాలని బ్రిటిషు జనాభిలాష. అయితే ఇందు మనం కొంత ఓర్పుగలిగిఉండాలి. యుద్ధానంతరం ఫ్రాన్సు శక్తిమంతమైన దేశంగా ఉండేట్లు చూడాలి. ఫ్రాన్సు స్వాతంత్ర్యం కోసం పరితపించేశక్తులంతా ఏకీభావంతో పనిచేసేట్లు చెయ్యటమే దీనికి ప్రధాన సోపానం.

#### కలత లెందుకు?

బ్రిటిషుప్రభుత్వం జిగాలీ మనుష్యులకు మద్దతు ఇస్తుందనీ, మిగతావాళ్లు బిరోనీనాని మనుష్యులను బలపరుస్తున్నారనే మాట నిజంకాదు. వీరంతాకలసి జర్మనీతో పోరాడలనే బ్రిటిషువాంఛితము. అది సులభంగా సాధింపవచ్చు. సంభవముగూడాను. అందుకే మేం కృషిచేస్తున్నాం. పరాసుప్రజలు పొల్పడిన అవస్థలు భగవంతుని దయవల్ల మాకూ, మాకూగూడా కలగలేదు. మనకు సహనం అవసరమని ముఖ్యంగా మనవి చేస్తున్నాను.

జర్మనీలోని ఆంతరపరిస్థితులనూర్చి అడిగా, ఈతంతు ముగిసేముందు మనం పోరలసినమూరం చాల ఉన్నదన్నారు.

---

## ప్రపంచపునర్నిర్మాణం-యువకుల కర్తవ్యం

—(*)—

### కలకత్తా పట్టభద్రులకు బి. సి. రాయిగారి హెచ్చరిక

"విజ్ఞానాన్ని సత్యనిర్మూలనకుపయోగిస్తున్నారు"

కలకత్తా, మార్చి 12:—

కలకత్తా విశ్వవిద్యాలయము సెనెటు హాలులో పట్టప్రదానసభి జరిగినది. వైసు ఛాన్సలరు డాక్టరు బిధానుచంద్రరాయిగారు సభను ప్రారంభించిరి. ఈసంవత్సరము పట్టములను బడసిన విద్యార్థులమొత్తము సంఖ్య 5735. వీరిలో 4132 మందికి నేడు బి. ఏ-బి. ఎస్. డిగ్రీల పట్టము లియ్యబడెను. తక్కిన 1603 మందికిని రేపు పట్టము లియ్యబడును. రేపటితో కాన్వొకేషను పూర్తియగును. 1937 లో కమలాపాతపతకమును బడసిన సర్వేపల్లి రాధాకృష్ణగారికిని మరి 103 మందికిని రేపు పతకములు యియ్యబడును.

కలకత్తా మేరీపు సర్. ఏ. ఎఫ్. రహమానుగారు నేటిసభలో నుపన్యసించుచు నిటుల తెలిపిరి.

"ఇప్పుడు సంఘము మరియొక సారి ప్రసవవేదన ననుభవించుచున్నదనుటకు సూచనలు స్పష్టముగానే కనబడుచున్నవి. ప్రస్తుత ప్రపంచ వైధిల్యములతో మనము నూతనముగా ప్రపంచమున అంతర్జాతీయ సంబంధముల పునర్నిర్మించవలెను. మనము మనదీక్షతని మనశ్శక్తిని పూర్తిగా వినియోగించినయెడల శాంతియుతముగానే నూతన నిర్మాణము యేర్పడగలదు. మనము ఉపేక్షచేసినచో మనకు మహానర్థములకలగకమానదు.

#### డాక్టరు బిధాన్ చంద్ర రాయిగారి ఉపన్యాసము

డాక్టరు. బి. సి. రాయిగారు సభలో నుపన్యసించుచు పట్టములను బడసిన యువజనుల నుద్దేశించి యిటుల తెలిపిరి. "మీరు మనోవాక్కర్మల యందు దౌర్జన్యమును పూర్తిగా త్యజించవలెను ఇతరులకు హానికరములను తలంపులు యెన్నడును మీ మనసులో నైతికము కలుగగూడదు. ఇతరులకు సంతాపమును ఆగ్రహమును కలిగించునట్టి వాక్యములను మీ రెన్నడును పలుకగూడదు. ఇతరులకు నష్టమును కలిగించునట్టి పనులను మీ రెన్నడును చెయ్యగూడదు. సత్యమునకు దౌర్జన్యము కేవలము విరుద్ధమైనదే. సత్యము యేకీభావమును కలిగించును. దౌర్జన్యము విభాగమును కలిగించును. సత్యము వివాదాలను పరిష్కరించి సమాధానమును కలిగించును. దౌర్జన్యము వివాదలు స్థిరముగా నుండునట్లు చేయును. పురాతన ప్రపంచ శిథిలములలోనుండి ఉదారభావముతోకూడిన నూతన ప్రపంచమును నిర్మించుటకు మీలో ఒకొక్కరును తమ తమ సామర్థ్యము ననుసరించి తమకు తోచినరీతిని పనిచేయవలెను. ఇటులచేసెద మని మీలో నొకొక్కరును ప్రమాణమును చెయ్యవలెను.

#### లౌకికశిక్షణ

సుగుణములన్నిటిలోను సత్యము, అహింసయిని రెండే మిక్కిలి శ్రేష్ఠమయినవి. వీటికి అప్రతిహతమైనశక్తి కలదు. గనుక మీలో ఒకొక్కరును యీ రెండు సుగుణములను పూర్తిగా అలవరుచుకొనినచే గాని మీ ప్రయత్నముయొక్క ఫలితము సుస్థిరముగా నుండదు. నూతనప్రపంచజననమునకు ముందు జరుగునట్టి ప్రసవవేదన యేమందురా? ఇపుడు జరుగుచున్న యుద్ధమే యీ ప్రసవవేదన.

విద్యార్థులకు పైతికములలో ప్రేయింపు నిచ్చుటకు యీవిశ్వవిద్యాలయములో పెట్టియేర్పాటులును లేవు. ఇట్టిపెయింపును బడయగలిగిన ప్రతి విద్యార్థియును న్యాయముగాను పాపరహితంగాను పనిచయుటకే యెల్లప్పుడును ప్రయత్నించుచుండును.

#### విశ్వవిద్యాలయాదర్శాలు

కర్తవ్యము, ఉపకారబద్ధితలికి రెండిటికిని సంబంధించినభావ మంతయును దీనిలోనే చేరియున్నది. భావములలోను కార్యములలోను మార్గదర్శకులు కావలవారిని, జాతీయ సేవకు తమ జీవితములను పూర్తిగా వినియోగించుటకు సంసిద్ధులయిన దేశాభిమానులను, కలుగజేయుటయే విశ్వవిద్యాలయమునకు ప్రధాన కర్తవ్యమై యున్నది. ఇట్టివి మరికొన్నిటినీ కలవు. విశ్వవిద్యాలయములు సత్యమునకు ప్రధాన గుర్తులని న్యాయముగానే భావించబడు

(2 పేజి చూడుడు)

---

## భారత ప్రభుత్వపు అదనపు వ్యయాలు

—(*)—

### పౌరరక్షణకొరకు 2 కోట్లు కొత్త ఖర్చులు

రేడియో - తపాలాశాఖలలో జీతాల హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 13:—

1942-43 సాలున వచ్చే అదనపుఖర్చును భరించటానికి సప్లిమెంటరీ గ్రాంటుల మంజూరు చెయ్యటానికి ఆర్థికసభ్యుడు సర్ జెరిమిరెయిస్మన్‌గారి అధ్యక్షతను ఇవాళ ఆర్థికస్థాయిసంఘం సమావేశమై కొన్ని శాఖల సందర్భంలో మంజూరుచేసింది. నల్లమందుక్రింద రూ. 1,97,000 హెచ్చుఖర్చు అవుతుందని లెలంచబడ్డది. దీనికి ముఖ్యంగా కారణం కొనేధర హెచ్చుటం—అందువల్ల కొన్నిసంస్థానాల్లో నల్లమందు వ్యవసాయానికి అడ్వాన్సుల హెచ్చించవలసి రావటం. నల్లమందు అమ్మకంవల్ల ఇది చాలాభాగం భర్తీ గావచ్చు.

ఉప్పుక్రింద రూ. 7,82,000 వ్యయం హెచ్చేట్లుంది. ఈఖర్చు ధరలు హెచ్చించటంమూలాన రాబట్టబడునని తెలుపబడింది.

#### ఆదాయంపైపన్ను

ఆదాయంపైపన్ను (కార్పొరేషనుపన్ను సహా) క్రింద రూ 3,67,000 ఖర్చు హెచ్చేట్లుంది. తక్కువ ఆదాయాలపై పన్నువల్ల రూ 23 లక్షలు వస్తుందని తెలుపబడింది.

#### పౌరరక్షణ

పౌరరక్షణ వ్యయం రూ 1,97,69,000 హెచ్చుతుంది. ఇందులో రూ 1,60,95,000 రాష్ట్రప్రభుత్వాల కిచ్చిన గ్రాంట్ల క్రింద రూ 6,65,600. సివిల్‌డిఫెన్సు స్కూల్సు, రూ. 2,25,400. ఫ్యాక్టరీ ఏ. ఆర్. పి. ఆర్డర్ పైజీమను రూ 2,56,700 సోర్లు, డిపోలు. శత్రువులు ఈశాన్య సరిహద్దుకు రావటంవల్లా, శత్రుదాడిభయం హెచ్చుటంవల్ల పౌరరక్షణ క్రింద ఖర్చు హెచ్చించ వలసి వచ్చింది. చాలా పట్టణాల్లో పౌరరక్షణ చర్యలు పైకాని ఎ. ఆర్. పి. సిబ్బందులు నేర్పాటు చెయ్యాల్సి వచ్చింది. అందువల్ల రాష్ట్రాలలో ఖర్చు హెచ్చుటమూ కేంద్రప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు హెచ్చించటమూ జరిగింది. కేంద్రప్రభుత్వం క్రింద ఉండే సర్వీసుల ఖర్చులు గూడా హెచ్చినవి.

#### కార్మికశాఖ

కార్మికశాఖక్రింద(బ్రాడ్‌కాస్టింగుశాఖ) రూ. 2,32,000 వ్యయం హెచ్చింది. యుద్ధంమూలాన ఇది జరిగింది. ఇన్‌ఫర్‌మేషన్, బ్రాడ్‌కాస్టింగు శాఖక్రింద రూ. 3,17,500 హెచ్చేట్లుంది. ఇదికూడా యుద్ధంవల్లనే. అల్లాగే ఆల్‌ఇండియా రేడియో రూ. 2,50,000 అదనపుఖర్చు జరిగేట్లుంది. ఆ కార్యాలయంలో కొందరు ఉద్యోగులజీతాలు హెచ్చింటానికి సాలీనా రూ. 1,43,200 వ్యయం పెంచటానికి అంగీకరించబడినది. విల్లు ప్రస్తుత జీతాలు ఆల్ ఇండియా రేడియో వృద్ధిగాకముందు నిర్ణయించబడినవనీ వీరి బాధ్యతలు కార్యభారం గుర్తించినపుడు ఏర్పరుపబడినవనీ అందువల్ల ఇప్పుడిచ్చే జీతాలు చాలవని వీళ్ల గిరాకీ వాణిజ్యము మెదలుగాగల సంస్థలలో హెచ్చుటంవల్ల, జీతాలు హెచ్చించవలసిన అరసరం వచ్చినదనీ తెలుపబడింది.

#### పోస్టు, టెలిగ్రాఫ్స్

పైశీర్షిక క్రింద రూ 1,02,92,000 వ్యయం హెచ్చేట్లుంది. సదరు శాఖవారి కార్యభారం, వ్యాప్తివల్ల కొద్దితీతగాళ్లకూ ధరల అలవెన్సు ఇవ్వటమూ, అల్లరులవల్ల నష్టపడిన కార్యాలయాల పునరుద్ధరణకూ ఈ అదనపు వ్యయానికి ముఖ్య కారణం. తంతి తపాలాశాఖల అనామతు క్రింద రూ 28,00,000 హెచ్చుతుందని తెలుపబడినదని చెయ్యబడింది. ఈ ప్రతిపాదనలు ఆమోదించబడినవి. అసెంబ్లీ సమావేశంలో హాజరుపెట్టబడుతవి.

---

## మార్షలు వెటాగారు జబ్బుగా నున్నారు

న్యూయార్కు, మార్చి 13:—

మార్షలు వెటాగారు కొన్నాళ్ళ క్రితం పక్షవాతంతో బాధపడి యిపుడు విషమపరిస్థితిలో నున్నారని ఆల్బియన్సు నుండి అనిర్ధారిత వార్త తెలుపుచున్నది. వారి జబ్బు సమాచారము ఫ్రెంచి ప్రజలకు తెలియకుండా రహస్యముగా నుంచబడియున్నది.

---

## నాయకులసభా నిర్ణయాలు

—(*)—

### మరికొందరు నాయకులాహోదిచుట

మరల ఢిల్లీలో సమావేశం

ఢిల్లీ, మార్చి 13:—

బొంబాయినుండి నాయకుల సభవారు చేసిన ప్రకటనను నేడు భారతఅసెంబ్లీ సభ్యులలో సీమనలిస్టుపార్టీ నాయకుడు డాక్టరు బి. ఎస్. చెనర్జీ, సర్దారు శాంతాసింగు, పండిత హృదయనాథ కుంజ్రు, సర్ అబ్దుల్ హాలీం ఘజనవీ గార్లు మొదలగు హారుకూడా ఆమోదించిరి.

## స్వతంత్రనాయకుల సభ

బొంబాయి, మార్చి 13:—

స్వతంత్ర భారత నాయకులసభ ఢిల్లీలో ఏప్రిలు నెల మొదటివారములోనే జరుగును. బొంబాయి సభలో పాల్గొనిన నాయకులలో కొందరికి కూడా ఆహ్వానములు పంపబడును.

## మహాత్ముని విడుదలచెయ్యాలి

### సింహళప్రజల విజ్ఞప్తి

కొలంబో, మార్చి 13:—

గాంధిమహాత్ముడు నిరాహారదీక్షను వదలిన పిమ్మట కూడా గాంధిమహాత్ముని విడుదల చేయవలెనని సింహళములో అన్ని ప్రాంతములనుండియును ప్రజలు దొరతనమునకు విజ్ఞప్తులను పంపుచుసేయున్నారు.

సింహళము విద్యార్థుల జాతీయసంఘమువారు యిటీవల 8 వ తేదీని నకకరపత్రమునా ప్రకటించిరి. దానిలో నిటులనున్నది." ఈ యుద్ధములో శత్రుదేశములనన్నిటిని మిత్రమండలివారు పూర్తిగా జయింపగలుగుటకు యిండియాలోనున్న అపారమైన పశువులన్నియును మిత్రమండలికి పూర్తిగా లభించవలెను. నలుబదికోట్లమంది భారతీయులును మనపూర్వకముగా యుద్ధములో మిత్రమండలికి సహాయము చేయవలెను. భారతనాయకుల నందరిని వెంటనే వదలివేసినచేగాని యీలాభములను మిత్రమండలివారు బడయజాలరు."

ఈనెల 8 వ తేదీని కొలంబోలో వెలువడిన సిలోను డెయిలీ న్యూసుపత్రికలో ప్రధానవ్యాసములో నిటుల వ్రాయబడెను.

"గాంధిమహాత్ముని కోరికలవిషయములో బ్రిటనుదొరతనమువారు అసత్యమైన దృక్పథము నవలంబించినను గాంధి మహాత్ముడు నిరాహారదీక్షను నిరపాయకరముగా పూర్తి చేయగలిగెను. అందువలన యిండియాలోని ప్రజలలో దేశీభావము మరింత దృఢపడినది. ప్రపంచములోనన్ని దేశములలోను ప్రజలు యిండియాకు మరింత అనుకూలమైన అభిప్రాయములనే తెలుపుచున్నారు. ఈదీక్ష మహాత్ముడు పూర్తిచేయగలుగుతాడన్న గట్టి నమ్మకము చాలమందికి కలగు. దీనిని పూర్తిచేయగలుటవలన మహాత్మునకు నైతికమైన విజయము కలిగినదనుట కెట్టి సంశయములేదు. "కాంగ్రెసువారితో సహకారపడుటకు మాకింతమాత్రమును యిష్టములేదు. మాకు గల ప్రభుత్వాధికారములో అల్పభాగమునైనను మేము వదలము. యిది మాదృఢసంకల్పము" అని అధికారులు మిక్కిలి స్పష్టముగా నెల్లడించుట మహాత్ముని దీక్షవలన వారిని తప్పని సరిగా యేర్పడినది. మరే సందర్భములోను యీవిషయమును అధికారులింత బహిరంగముగా నెల్లడించియుండెడివారుకారు".

---

ట్యునీసియా:

## ఉత్తర రంగంలో జర్మనుపోటు

—(*)—

### బ్రిటిషుసేనలు నిరోధించినవి

అష్టమసైన్యంపైదాడి విఫలమైనది

లండను, మార్చి 13:—

ఉత్తరాఫ్రికాలో మిత్రజేతల యుద్ధకార్యాలయమునుండి యీ వార్త యీ క్రింది ప్రకటన తెలుపబడెను.

ట్యూనీసియా దక్షిణమును అన్నిచోట్ల నిన్న సాధారణ పహారాచర్యలు మాత్రమే జరిగెను. అష్టమసైన్యపు పహారాశ్రేణులలో మార్పులేదు. వానిని రక్షించుకొనుటకు తప్ప విశేషచర్యలేమీ జరుగలేదు.

#### అష్టమసైన్యముపై రామెలు దాడి

బ్రిటిషు అష్టమ సైన్యముపై రామెల్ యిటీవల సాగించిన దాడి అంతమైనట్లును అష్టమసైన్యము కొత్తదాడులకు సిద్ధమగుచున్నదని నీ బ్లిను రేడియో నిన్నరాత్రి తెలిపెను.

#### ఉత్తరరంగంలో శత్రుదాడి

ఉత్తరతీరంలో సెజ్జినసే ప్రాంతాన జర్మనులు మళ్లీదాడిసాగించి ముందుకు చొచ్చుకొనివచ్చుటకు ప్రయత్నించిరని. కాని బ్రిటిషుసేనలు వానిని నిరోధించి యుంచుచున్నది. జర్మనులీరంగంలో పెద్ద ఫిరంగుల నుపయోగిస్తున్నారు.

#### విమానదాడులు

మనబాంబర్లు నిన్న సూస్సేలో వైద్యేగూడ్సాలమీదా డాకులమీదా బాంబులవేసెను. ఈలక్ష్యాలకు బాంబుదెబ్బలు సూటిగా తగిలి పెద్దమంటలు లేచెను. ఇతర విమానాలు ట్యూనీసుకు వెళ్లుచుండిన కొన్ని మోటారు పడవలను బాంబుచేసి కనీసం మూడింటిని ముంచెను. 6 శత్రువిమానాలు కూల్చబడెను. నిన్నరాత్రి మనవిమానాలు ట్యూనీసు డాకులను బాంబుచేసి మంటలు లేవదీసెను.

ఉత్తరభాగమున సెజ్జినసే ప్రాంతంలో శత్రుస్థావరములు బాంబుచేయబడెను. మారిత్ శ్రేణిస్థలములనుకూడా బాంబుచేసెను. మార్చి 11,12 రాత్రి ఒక శత్రువిమానం నాశమొనర్చబడెను. ఈచర్యలలో పాల్గొన్న నాటిలో మూడువిమానాలు తప్పిపోయెను. అక్షరాజ్యాలసేనల సప్లయిమార్గాలు చేవులు బాంబుచేయ పనియే నిన్న ముఖ్యంగా జరిగెను. గఫ్సా పాలమా రేపట్టణాలు తీవ్రముగా బాంబుచేయబడెను.

#### పాలెర్మోపై దాడి

పాలెర్మో హార్బరును నావలను మన విమానాలు మార్చి 11, 12 రాత్రి తీవ్రముగా బాంబుచేసెను. పెద్దమంటలు చెలరేగెను. కమిసోపోర్టు ఎంపెడోకల్ కూడా బాంబు చేయబడెను.

#### శత్రు జలాంతర్గామి ముంపు

మధ్యధరాసముద్రములో కెనడియను నావలు ఒక మూడో శత్రు జలాంతర్గామిని ముంచెను.

#### టర్కిషు మిలిటరీ మిషను

కైరో, మార్చి 13:—

టర్కిషుమిలిటరీ మిషను ఈశిష్టుపవచ్చి కైరోనుండి యీవాళ ఉదయం అలెగ్జాండ్రియాకు వెళ్లెను. ఎల్ అలామీను తెషూజీ బోబ్రూకు యితర యుద్ధరంగములో ఈ రాయబారము ఒకపక్షంరోజులు పర్యటన చేయును.

---






## ప్రకటన

గైసుబుల్ మిషినరీ విక్రయ ప్రకటన

గ్రామాలయిలకు బెజవాడ హనుమ కొండ వారపేటలోయున్న శ్రీకోదండరామ రైసుమిల్ అను పేరుతో వడ్డు చేయుచూ యున్న రైసు మిల్ యొక్క 60 H. P. డీజిల్ క్రూడాయిల్ యింజన్ 2 పిల్లర్లు 4 హల్లర్లు అందుకు సంబంధించిన పూర్తి అయిన యావత్తు సామానులు విక్రయించ దలచినాము గాన కావలసినవారు బెజవాడలో మాతో కలసి మాట్లాడవలెను.

బెజవాడ 11-3-48 } ఇట్లు, పొట్టిస్వామి & బ్రదర్సు.


## నోటీసులు

కనిగిరి డి॥ ము॥ కోర్టులో
O. S. No. 776/42

వాది:—తానిసుండాల రామయ్య.
ప్రతివాదులు:—1. పుదుముల కొండయ్య, 2. ఆ లక్ష్మయ్య, 3. ఆ వెంకటయ్య.

క్రిందిమూలమున 1 to 3 ప్రతివాదులకు తెలియచేయునదేమనగా, ప్రోనోటునుబట్టి రు॥ 700/- లకు చెల్లవగ రావలసిన వాది దావా చేయుచూ మీరాలుకు నోటీసు పంపి హాజరు చేయమని వాది పిటిషన్ దాఖలు చేసివున్నాడు. ఇందువిషయములో మీకుగల ఆక్షేపణలను ది 13-4-48 పగలు 11 గంటలకు కోర్టులో హాజరై మనవి చేసుకోవలసిన లేనియెడల మీ పరోక్షమందు వుత్తరువులు చెప్పబడును.

కనిగిరి 11-3-48 } వెన్నెలగంటి గోపాలరావు వాది తరఫున.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 62/48 I. A. No. 151/48
O. S. No. 63/48 I. A. No. 153/48

పైనెంబరులోని వాదులు:—చొప్పా చంగల్ రెడ్డి, చొప్పా చిన్నప్పరెడ్డి.

62 నెంబరులోని వాదులు:—కృష్ణారెడ్డి, పుల్లప్పరెడ్డి.

63 నెంబరులోని ప్రతివాదులు:—సంజీవి రెడ్డి, రాఘవరెడ్డి.

పై నెంబర్లుగల దావాలలో వాదులు ఆర్డరు 1, రూలు 8, సి.పి.సి. ప్రకారము తమకుగాను, పై నెంబర్లలో రెండవ ప్రతివాదులైన కుళ్లప్పరెడ్డి, రాఘవరెడ్డి, వీర్లకుంగల ఇతర బాకీదార్లకుగాను నమ్మవేసియుండు మనుషులు 17-3-48 తేదీకి విచారణకు వాయిదా వేయబడియున్నదని తెలియచేయబడునది.

చిత్తూరు 13-3-48 } సి. రామస్వామిరెడ్డి, వాదుల అడ్వొకేటు.


## ఉచితము

నెలకు రు 775 లు గణించుకొనండి

మీరు నెలకు రు 775 లు సంపాదించుకోవాలంటే మీ తైలో క్రొంచిగోడ్డు ఏజన్సీని తీసుకొనండి. రకములా క్రొంచి గోడ్డు, ఒకజత ఛాన్సీ గాజులు, ఒకజత చెవిపోగులు, క్రొత్తరకం ఉంగరాలుకొండు, శాంపిల్సుకు పంపబడును. ఉచితం: ఆభరణాలపూర్తి కొట్టలాను, ఏజన్సీ షరతులు, ఉచితం. (2-85)

ALLIED TRADERS
P. B. 261, Lahore.

జాగ్రత్త!

దగ్గు, శ్వాసలను నేడు అశ్రద్ధచేసిన రేపు అవి చాలా బాధపెట్టును. తరుచుగా ఆస్త్మామోనియా, ప్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శ్వాసలు రాకుండ ముందుగానే జాగ్రత్తగా నుండుడు. అవి వచ్చినపుడు అశ్రద్ధ చేయకుడు. మంచిమందును తీసుకొనుడు.

కాసబిన్

దగ్గు, శ్వాసలకు శ్రేష్ఠమైన మందు.

కాస్త్రము కూర్చుగా తయారుచేయబడినది

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY.

మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయి గౌండర్ & కో,
17, సైలర్సుపేట్ రోడ్డు, కీల్పాకు.


# బెంగాలులో కార్మిక వివాదాలు

## పరిష్కారాలకు ప్రత్యేక న్యాయస్థానం

### ప్రధానమంత్రి ప్రకటన

కలకత్తా, మార్చి 13:—

మొన్నను జరిగిన బెంగాలు అసెంబ్లీ సభలో ప్రధానమంత్రి ఫజులులు హకుగారిటుల తెలిపిరి.

"బాంబాయిరాష్ట్రములోని కార్మికుల వివాదలను పరిష్కరించుటకు బొంబాయి దొరతనమువారు బొంబాయినగరములో వక ప్రత్యేకస్థానము నేర్పరచిరి. అటులనే బెంగాలు రాష్ట్రములోని కార్మికుల వివాదలను పరిష్కరించుటకు కలకత్తాలో నొక ప్రత్యేక న్యాయస్థానము నేర్పరచుటకు బెంగాలు దొరతనమువారు నిశ్చయించిరి. ఈ కోర్టులో ఒక హైకోర్టు జడ్జీని అధ్యక్షునిగా నియమించుటకు దొరతనమువా రిదివరకే యేర్పాటుచేసిరి."

### నమ్మెకట్టిన కార్మికులపై కేసులు

బెంగాలులో "ఎస్సెన్సియలు సర్వీసులలో పని చేయుచున్న వారిలో కొందరు ముందుగా నోటీసు యిచ్చుకుండానే యిటీవల సమ్మె కట్టిరి. వీరిమీద కేసులను చేయవలసినదని బెంగాలు దొరతనము వారిదివరకే పండులాధికారులకు వుత్తరువులనంపిరి. ఇట్టి పనులను చేయుచున్నవారి కందరికి ప్రస్తుత పరిస్థితిలో చేయుటకు వీలైన సౌకర్యములన్నిటిని చేయవలెనని దొరతనమువారు ముఖ్యముగా కోరుచున్నారు కాని సమ్మెకట్టలో పాల్గొనెడువారి సంఖ్య చాలా తక్కువగా నుండుటకొరకు సమ్మెకట్టలో చేరినవారిమీద దేశరక్షణ నిబంధనలను కఠినముగా అమలుజరుపుటకే దొరతనమువారు నిశ్చయించిరి. ఇదిహేతుకమైన కారణములేకుండను యిప్పుడున్న నిబంధనలకు విరుద్ధముగాను సమ్మెకట్టినవారిమీద మిక్కిలి కఠినముగానే చర్య జరుపబడును. ఇటువంటి యుద్ధము జరగుచున్న సమయములో ఎస్సెన్సియలు సర్వీసులలో నున్నవారందరును సరిగా పనిచేయుచుండుట ముఖ్యతమమని దొరతనమువారు గట్టిగా నమ్ముచున్నారు.

# విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభ

(1 వ పేజీ తరువాయి)

చున్నది. ఆత్మస్వాతంత్ర్యమే నిజమైన స్వాతంత్ర్యము. దీనికి విశ్వవిద్యాలయమే నివాసస్థానము. తలంచుటకును, మాటలాడుటకును బోధించుటకును కూడా ప్రతివ్యక్తికిని సంపూర్ణస్వాతంత్ర్య ముండవలెను. చక్కని యేర్పాటులతో విశ్వవిద్యాలయమువారు విద్యార్థులకందరికిని నైతికజ్ఞానమును అధికముగా కలిగించవలెను. ఈదేవస్థానములో లాభమును పూర్తిగా బడయగలిగినవేగాని విద్యార్థులు నూతనప్రపంచ నిర్మాణములో తమవిధిని సరిగా నెరవేర్చజాలరు.

ప్రజాప్రభుత్వ విధానమునుసరించి యిప్పుడు మనము మిక్కిలి హెచ్చుగా వినుచున్నాము. ఇదికూడా వకవిధమైన ప్రభుత్వ విధానమె అని కొని, ఎన్నికలను జరుపుటకిదియొక కొత్తపద్ధతి అనిగాని మీరు భావించకూడదు. స్వాతంత్ర్యసిద్ధాంతమే ప్రజాప్రభుత్వవిధానము. మనుష్యుల ప్రధాన హక్కులన్నియును కాపాడబడునని వాగ్దానముచేయుట, వాటిని గౌరవించుట యిదీ ముఖ్యాంగములు.

### యుద్ధం-దుర్వినియోగం

అఖండ నియంతృత్వాధికారము కొరకు యిప్పుడు జరుగుచున్న యుద్ధములో పోరాడుచున్న దేశములవారిలో యిదివరకు సత్యమును అధికమైన భక్తితో ఆరాధించుచుండినవారు కూడా యిప్పుడు సత్యమును నిర్మూలించుటకును, దాని నడచి వేయుటకును మాత్రమె తమ జ్ఞానమునంతను వినియోగించుచున్నారేగాని సత్యమును స్థిరపరుచుటకు తమ జ్ఞానమును వినియోగించుటలేదు. యుద్ధములో పాల్గొనుచున్న వారిలో కొన్ని దేశములవారు ప్రబలతమమైన దురాగ్రహముతో సర్వమును నాశనము చేయుచున్నారు. ఇట్టి నిర్మూలనమును ప్రపంచవాసులు సహించజాలరు. వీరు చురాపిశాచావేశమువలన పశుబలముతోనే ప్రపంచమునంతను వశపరుచుకొనవలెనని కోరుచున్నారు. నిరపరాధులైన ప్రజలనుకూడా వధించుచున్నారు. ఈయుద్ధములో మనకు ప్రియతమములైనవన్నియును కూడా నిర్మూలింపబడుచున్నవి. నూతన జీవితమును గురించిన మనభావనులనుఉత్తమప్రపంచము విషయములో మన ఆశలనుకూడా నశించిపోవుచున్నవి. ప్రపంచములో ధీమంతులందరును యిప్పుడు దౌర్జన్యముతో విసిగివేసారి అలసటను చెందియున్నారు. శాంతి, సద్భావము, పరస్పర సహాయము, గ్రహణశక్తి మొదలగు శక్తులకే అధికమైన ప్రాముఖ్యతగల నూతన ప్రపంచము కొరకు వీరందరును దుర్భరమైన ఆవేదనను చెందుచున్నారు. వీరిక్షిట్టి ఆవేదన కలుగుట సహజమే."

# కమ్యూనిస్టులకు పౌరసత్వాలు లేవా?

## అమెరికాలో ప్రభుత్వచర్య

### సుప్రీంకోర్టులోవిల్కీగారి ప్రతివాదం

వాషింగ్టను- మార్చి 13:—

రష్యాదేశీయుడైన విలియం స్కెనిడరు మనుగారు అమెరికాకుబల్గిరి. 1927వ సంవత్సరమున యితడు అమెరికా పౌరుడుగా అంగీకరించబడెను. ఇతడిపుడు అమెరికాలో కాలిఫోర్నియాలో కమ్యునిస్టు పార్టీకి కార్యదర్శిగా నున్నాడు. ఇతడు కమ్యునిస్టుపార్టీకి చేరినవాడన్న కారణమువలననే యిపుడితని పౌరత్వమును రద్దుచేసిరి. ఇతనిపక్షమున వెండలు విల్కీగారు వాషింగ్టనులో సుప్రీంకోర్టులో నిన్న నిటుల వాదించిరి.

"ఇతడు కమ్యూనిస్టుపార్టీకి చేరినవాడను నొక్క కారణమును బట్టియే యితని పౌరస్వత్వమును, రద్దుచేసిరి. కమ్యూనిస్టుపార్టీలో చేరి చురుకుగా పనిచేయుచున్నవారు అమెరికా పౌరులుగా నుండుటకు అర్హులుకారు. అని అమెరికా కాంగ్రెసువారు నిర్ణయించి యుండలేదు. ఇటుల చేసిన యడల రాజకీయములైన నమ్మకములను భావములను కలిగియుండుటకు ప్రజలకుగల స్వాతంత్ర్యమును పూర్తిగా తొలగించుటయే యగును. ప్రజల వాక్స్వాతంత్ర్యమునకు కూడా భంగముకలుగును.

# బర్మాలో జపాను నౌకాదళముల ప్రారంభం

లండను, మార్చి 12:—

జపానువారు ఆక్రమించిన బర్మాలో సోమవారము నుండి క్రొత్త నౌకాదళముల నియమాలు అనుసరింపబడునని టోకియో రేడియో ప్రకటించెను. తూర్పు ఏషియాలో "సామంత రాజ్యాలు" అన్నింటిలో ఒకే పద్ధతియుండుటకు, యిట్లు చేయబడెనని ప్రకటించబడెను. వర్తక రక్షణకై ఎగుమతి దిగుమతి నియమాలు గూడ విధించబడును.

# పసిఫికులో నౌకాస్థానాలు

## 179 జపాను నౌకలు

వాషింగ్టను, మార్చి 13:—

సాలమనుదీవులందు నౌకాస్థానాలగూర్చి నౌకాశాఖవారు యిట్లు ప్రకటించిరి — 179 జపానునౌకలు మునుగుట చెడుట జరిగెను. అమెరికావారి నౌకలనష్టం 39. జపానువి మునిగినవి 71, చెడినవి 108 అమెరికావి మునిగినవి 34, చెడినవి 5. నవంబరు మాసమునందు రెండు జపాను యుద్ధనౌకలు మునిగినవని ప్రకటించబడెను.

### జపానునౌక ముంచబడుట

మధ్యపసిఫికునందు ఒక జపాను ఆంటి సబ్‌మెరైను కాపలానౌకకును (1000 ట. లోపు) అమెరికా సబ్‌మెరైనుకి జరిగిన యుద్ధంలో 87 నిమిషాలలో జపాను నౌక ముంచబడెను.

### సాలమన్సు యుద్ధం

దక్షిణ పసిఫికులో 11 తేదీ రాత్రి గుడాలు కెనారు దీవిపైని రెండు జపాను విమానాలు బాంబులు వేసినవి. కొంతనష్టం కలిగెను. నిన్న ఉదయం అమెరికా విమానాలు పార్టలండు దీవులపైని, ముండాపైని జపాను స్థానాలపై బాంబులువేసినవి. ఒక విమానం రాలేదు.

### 200 క్రొత్త అమెరికా నౌకలు

—పెర్లు హార్బరు దాడి జరిగినప్పటినుండి యిప్పటికి 200 క్రొత్త అమెరికా నౌకలు కట్టబడి పనిచేయుచున్నవని అధికారులు ప్రకటించిరి. నేడు మూడుసామాను నౌకలు నీటదిగినవి.

# 642,657 జపాను సేన నష్టం

చుంగుకింగు, మార్చి 13:—

నిరుడు చీనాయుద్ధములో చనిపోయి దెబ్బతిన్నవారి సంఖ్యలు యీ దిగువ రీతిగా చీనా అధికారులు ప్రకటించిరి:—

చనిపోయినవారు 642,657, గాయపడినవారు—1287682, వైదీలు—21314.

### జపానుసేనల పరాజయము

కోకోంకు ఉత్తరముగా నున్న సుయికాయి పురమును (క్వాంగుటంగు రాష్ట్రం) కొంత కాలము క్రిందట జపాను ఆక్రమించినది. అచట జపానుసేన వేయికి పైగా నున్నది. చీనావారు తిరగదాడి ప్రారంభించినాక వదలిపెట్టవలసి వచ్చెను. వారు క్వాంగు చౌవాను వేపుపోవుచున్నారు.

# న్యూజిలాండు సేనలు

వాషింగ్టను, మార్చి 13:—

వెలింగటన్ వార్త: మధ్యప్రాచ్యంలోనూ, పసిఫిక్ ప్రాంతములోనూ ఇప్పుడున్న సేనల బలాన్ని నిలిపి పోషించటానికి న్యూజిలాండు యుద్ధమంత్రివర్గము నిశ్చయించినదని ప్రధాని ఫ్రేజరుగారు ప్రజాప్రతినిధి సభలో "వచ్చే 12 మాసాలకు సైనికబలం" అనే దానిపై చర్చ ప్రారంభిస్తూ చెప్పారు.

# "యుద్ధం ముగియవస్తున్నది"

## జేన్సుగారి జోస్యం

లండను, మార్చి 13:—

జెకోస్లొవేకియా అధ్యక్షుడను చెన్సుగారు ప్రేసునగరాక్రమణ 4-వ వార్షికోత్సవనాడు సన్యసిస్తు యిట్లు తెలిపిరి:—

"యుద్ధం ముగిసేస్థితికి వచ్చింది. నాలుగేండ్లు యుద్ధానంతరం జర్మనీ యిపుడు కూలిపోనుంది. హిట్లరు రంకెలు, యూరోపంతటా ప్రతిధ్వనించడం తగ్గి, అతడు మౌనం వహించియున్నారు. జర్మనీలో అంత్యక్రియల అవశేషనపు మాటలే వినబడుతున్నాయి. జర్మనీజాతికి ముప్పువచ్చిందనే హెచ్చరికలే వినబడుతున్నాయి. అమెరికా ఇంగ్లండులు ప్రపంచాన్నంతా విజయానికి సిద్ధంచేస్తున్నాయి."

బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు క్రూర దురాక్రమణలు యింక ముగియలవు. పతనయయిన రాజ్యాలనుండి ఆక్రమించి పరదేశీయులు తరిమివేయ బడువరకు ఇంగ్లాండు ఊరుకోదు. నేరస్తులు శిక్షింపబడి జకోస్లొవేకియాకు సాంతంత్ర్యం తిరిగి వచ్చేవరకు బ్రిటను శాంతించదు.

# మిత్రసేనలు బెల్జియంలో దిగుతాయా?

లండను, మార్చి 13:—

బెల్జియంతీర ప్రదేశాలలోనున్న ప్రజలు ఒకగంటలోగా ఖాళీచేయుటకుసిద్ధంగానుండాలని ప్రజలను జర్మనులు హెచ్చరించినట్లు లండనులోనున్న బెల్జియను ప్రతినిధికి వార్త వచ్చెను. బహుశ బ్రిటిషు, అమెరికను సేనలు దాడి చేస్తాయనుట సమంజసం సూచనగలదు.

# జలాంతర్గాముల ఉపద్రవం

—(*)—

## కర్నల్ నాక్సు ప్రకటన

వాషింగ్టన్, మార్చి 13:—

అమెరికా సంయుక్తరాష్ట్రాల నౌకాదళ కార్యదర్శి కర్నల్ నాక్సు ఇవాళ రాత్రి ఇలా చెప్పాడు:- హిట్లరుకు మిగిలింది అట్లాంటిక్ సముద్రంలో సాధ్యమైనన్ని జలాంతర్గాములనువదలి యుద్ధంచేయించటమే. ఇందుకు అతనికి గల సర్వస్వాన్ని ఒడ్డుతున్నాడు. ప్రస్తుతం నీటి ఉపద్రవం కొంత తగ్గినట్లు కనిపిస్తుంది. అయితే ఇది తగ్గుతూ ఉంటుంది హెచ్చుతూ ఉంటుంది. మన తీరాన్నుంచి వీట్లను తరిమికొట్టాం. మనం బలాన్నంతా కేంద్రీకరించి వాటినిఅయిపులేకుండా చెయ్యటానికి సన్నంటిపోతున్నాం.

# జర్మనీపై విమానదాడి

## క్రుప్పు ఫ్యాక్టరీ తగులబడుట

లండను, మార్చి 13:—

బ్రిటిషు బాంబరు విమానాలు నిన్న రాత్రి ఎస్సెనుపై మరల తీవ్రమయిన దాడి చేసినట్లు ప్రకటించబడెను. క్రుప్పు కర్మాగారము తగులబడెను. ఈ కర్మాగారము 1800 ఎకరముల జాగాలో నున్నది. ప్రపంచమంతకు పెద్ద పరిశ్రామిక కేంద్రాలలో నొకటి. ఇదివరకు దాడి జరిగినప్పటినుండి రక్షణ యేర్పాటులు దిట్టపరచుకొనిరి. అనేకం సెర్చిలైట్లుండెను. మన విమానాలలో 28 బాంబరులు పోయినవి. అయినను దాడిచేయుటకు లోపం జరుగలేదు. పట్టుదలతో దాడిచేసి నిరాటంకంలేకుండ బాంబులు వేసేదారికి దిగువఫిరంగుల చర్యలు తగ్గిపోయెను. మరునాడు మధ్యాహ్నం 2 గంటల వరకు మంటలనుపడుచుండెనని తిరిగివచ్చిన విమానాలు చెప్పినవి.

### ఇంగ్లాండువై దాడి

ఇంగ్లాండు ఈశాన్యభాగంలో తీరమునందు నిన్నరాత్రి పొద్దుపోకముందే శత్రువిమానాలువచ్చి చాల చోట్ల బాంబులు వేసినవి. కొందరుచచ్చి కొంతనష్టం కలిగెను. సుమారు 25 శత్రువిమానాలు వచ్చినవి.

ఇంగ్లాండు పైరుతిరిక్కున దాడిచేయవచ్చిన శత్రువిమానాలు నాల్గు పడగొట్టబడినవి. ఎవ్వరికి అపాయం కలుగలేదు.

శనివారంరాత్రి లండనులో విమానదాడి హెచ్చరిక చేయబడెను. ఫిరంగుల మోత వినబడెను. త్వరలో నిర్భయము సూచింపబడెను.

### చుంకాయిషేకుగారికి పోలీసుబిరుదు

చుంగుకింగు, మార్చి 12:—

పోలీసు మిలిటరీ విభాగపు ఆర్థరు క్రాసు బిరుదును నేడు చీనాలో నున్న పోలీసు రాయబారి చుంకాయిషేకుగారికి అందజేసెను.

చుంగ్‌కింగు, మార్చి 14:—

జపానుసేనలు హునాను హుపేపరిహద్దులందు పాకోపురం చేరినవిడప శుక్రవారం ఉదయం తిరిగిదాడి ప్రారంభించినవి. కాని వారిదాడిని చీనా సేనలు మిక్కిలి సూక్ష్మదృష్టి ఎదిరించి నిలిపివేసినవి.

# ఇండియా ప్రభుత్వంలో క్రొత్తశాఖ

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, మార్చి 13:—

సర్ సుల్తాను అహమ్మదుగారు అసెంబ్లీలో యుద్ధానంతర నిర్మాణచర్యలగూర్చి ముఖ్యమగు ప్రకటన గావింపుదురని కొద్దిరోజుల క్రిందట ప్రకటించబడెను. ప్రభుత్వ శాఖలకు "పోస్టువారు రీకంస్ట్రక్షను" శాఖ అని క్రొత్తగ ఒకటి స్థాపించెదరని తెలియుచున్నది ఈశాఖయందు ఇద్దరు కార్యదర్శులుండుదురు. జనరలు హట్టనుగారిని, సర్ టి. ఇగ్రిగరీగారిని నియమింతురని, ఈశాఖనుసిలిండి ఫెన్సుశాఖకు చేర్చి సర్ జె. పి. శ్రీవత్సవగారి పాలన క్రిందనుండుకు. ఉత్పత్తిశాఖ యేర్పాటుచేయు సూచనమేమి లేవు.

# సింధుఅబ్జర్వరుపత్రికమీద చర్య

## అబ్జర్వరు ప్రధానవ్యాసములోని విషయములు

కరాచీ, మార్చి 13:—

నేడు వెలువడిన సింధు అబ్జర్వరులోని ప్రధానవ్యాసములో నిటుల వ్రాయబడెను.

"సింధు హోంమినిస్టరు గజదరుగా రిటీవల ఒక స్టేటుమెంటుచేసిరి." శ్యాంప్రసాద ముఖర్జీగారు బెంగాలులో మంత్రిపదవికి రాజీనామానిస్తూ బెంగాలుగవర్నరుకువ్రాసిన లేఖను సింధు అబ్జర్వరుపత్రికలో ప్రకటించినందుకు అబ్జర్వరుపత్రికమీద మంత్రివర్గమువారు చర్య జరుపలేదు" అని గజదరుగారనిరి. ఈలేఖను మరి ఒక పత్రికలో ప్రకటించినందులకు బొంబాయి దొరతనమువారు పత్రికపై చర్య జరిపిరి. ఆపత్రికవారును బొంబాయి హైకోర్టులో అపీలుచేసిరి. హైకోర్టువారు బొంబాయి దొరతనమువారి వుత్తరువును రద్దుచేసిరి. అందువలన గజదరుగారి రిపుడిటుల తెలుపవలసి వచ్చినది. సింధు అబ్జర్వరులో ప్రకటించబడిన మూడుఅంశములను సింధు దొరతనమువారు సింధు ప్రెసు అడ్వైజరీ కమిటీవారికి పంపిరి. వారి సలహా యిచ్చిన పిమ్మటనే దొరతనమువారు మా పత్రికమీద చర్య జరిపిరి. ఈ మూడు అంశములలోనుదేనినిమిత్తము మీరు చర్య జరిపితిరి. అని మేము దొరతనమువారి నెన్నిసారు లడిగినను వారు నిర్ధారణగా జవాబు చెప్పియుండలేదు. ముఖర్జీగారి లేఖను ప్రకటించినందుననే చర్య జరుపబడెనని యిప్పటివరకును అందరును గట్టిగా నమ్ముచుండిరి. దానిని గురించి చర్చజరుపలేదని యిప్పుడు గజదరుగారు తెలిపిరి. ఈభావము విరికి బొంబాయి హైకోర్టువారి తీర్పును చదివినపిమ్మటనే కలిగినదని మేము తలచుచున్నాము.

### బెంగుళూరులో ప్రీప్రెస్ కంపెనీ శాఖాకార్యాలయమును తెరుచుట

బెంగుళూరు, మార్చి 13:—

ప్రీప్రెసు కంపెనీవారు మదరాసులో డెయిలీయెక్సుప్రెస్, (యింగ్లీషు) ఆంధ్రప్రభ (తెలుగు) దినమణి (అరవము) అనే మూడు దినపత్రికలను ప్రకటిస్తున్నారు. వీరు బెంగుళూరులో నొక శాఖా కార్యాలయము నేర్పరచిరి. మైసూరు దివాను ఎస్. మాధవరావుగారు నేడు సాయంకాలము దీనిని తెరచిరి. ఈ సభకు చాలామంది ప్రముఖులువచ్చిరి. ఈ కంపెనీ మేనేజింగు డైరెక్టరు రామనాథు గోయింకాగారు వచ్చిన వారి కందరికిని స్వాగతమునిచ్చిరి. ఇపుడు పత్రికలకు కలుగుచున్న యిబ్బందులను వీరు సభలో వివరించిరి. పత్రికల సైజు, వాటి ధర, వార్తలకు స్థలము, అడ్వర్టయిజుమెంటులకు స్థలము ప్రతుల సంఖ్య ప్రకటింపబడెడు వార్తలు వీటివన్నిటిని అధికారులు కఠినముగా పరిశీలించుటనుగురించి, యిటీవల యిండియాదొరతనమువారు చేసిన ఉత్తరువులనుగురించి గోయింకాగారు ముఖ్యముగా చెప్పిరి.

"ఇది యుద్ధసమయము గనుక దేశములో ప్రజల కందరికినికూడా చాలా యిబ్బందులు కలుగుచుచేయుండును. ఇవి తప్పవు గనుక ప్రజలందరును ఉల్లాసముతోనే వీటిని భరించుచుండవలెను" అని కార్యాలయమును తెరచుచు దివాను మాధవరావుగారు చెప్పిరి.

### దీపముల నిరోధములను తొలగించుట

బొంబాయి దొరతనంవారి నిర్ణయం

బొంబాయి, మార్చి 13:—

అన్నిబళ్ళకును, వీధులలో తిరిగెడు మనుష్యులకందరికిని యిదివర కున్న దీపముల నిరోధములన్నిటిని వెంటనే తొలగించుటకు బొంబాయిదొరతనమువారు నిశ్చయించిరి.

### దుర్మరణం

మదరాసు, మార్చి 13:—

రైల్వే యూనిటుకు చెందిన శ్రీ కే. యస్. నాయుడు అను 24 యేండ్ల వానికి యీ వారి ఉదయం బేసిన్ బ్రిడ్జి స్టేషనుకద్దు పొన్నేరి రాయపురం రైలుబండి తగిలి బలమైన గాయాలు కలిగెను. అతడు తరువాత జనరలు ఆసుపత్రిలో చనిపోయెను.

# దేశంలో అరెస్టులు

## హుబ్లీలో 50 మందిని అరెస్టు చేయుట

హుబ్లీ, మార్చి 13:—

ఈనెల 10-వ తేదీనుండి హుబ్లీలో కరుఫ్యూ వుత్తరువు అమలులో పెట్టబడెను. దీని నుల్లంఘించినందుకు యీ మూడురోజులలోను పోలీసువారు 50 మందిని అరస్టుచేసిరి.

### బాంబుప్రేలుట - ఒకడు చనిపోవుట

ఆసాములో లాలుకు రాలో ఒక యింటిలో నిన్న వకనాటు బాంబుప్రేలినది. అందువలన ఒకడు చనిపోయెను, మరియొకనికి బలమైన గాయములు తగిలినవి. (అ. ప్రె.)

### నలుగురు యువతులకు శిక్ష

బెల్గాం, మార్చి 13:—

బెల్గాంలో పూశేగింపు జరిపినందుకు నలుగురు యువతులకు చెరి 30 రూపాయలు జుల్మానా లేక చెరి మూడు వారములు ఖైదువేయబడెను. వారునలుగురును జుల్మానాలను చెల్లించలేదు. చెరసాలకే వెళతామని చెప్పిరి.

## ట్రెయినును వడగొట్టిన కేసులో శిక్షలు

### నలుగురికి ఉరిశిక్ష

కలకత్తా, మార్చి 13:—

బెంగాలు ఆసాము రైల్వేలో సోరపుత్తారు రైలుస్టేషనుకు ఆరుఫర్లాంగుల దూరములో 10-10-42 వ తేదీని కొందరు రైలుపట్టాలను తీసివేసిరి. అందువలన వకట్రెయిను పట్టాలనుండి తొలగినది. ఈ సందర్భములో పోలీసువారు కొంతమందిమీద కేసుచేసిరి. జొరహాటు డిప్యూటీ కమీషనరు. సి. హంఫ్రేగారు (ఐ. సి. ఎస్.) నిన్న నీ కేసులో తీర్పుచెప్పిరి. నలుగురికి ఉరిశిక్షవేసిరి. ఇద్దరికి పదేసి యేండ్లు కఠినశిక్షవేసిరి. వకనివద్ద పూచీకత్తు పుచ్చుకొని అతనిని విడుదలచేసిరి. మరికొందరు నిర్దోషులని వదిలేసిరి. వదలబడినవారినందరిని పోలీసు వెంటనే దేశ రక్షణ నిబంధనల కింద అరెస్టుచేసిరి. (అ. ప్రె.)

### ఒక సెక్యూరిటీఖైదీచనిపోవుట

డక్కా, మార్చి 13:—

డక్కాలో సెంట్రలుజయిలులో సెక్యూరిటీ ఖైదీగానున్న చిటగాంగు వాస్తవ్యుడు ప్రబోధముజుందారుగారికి జబ్బుచేసినందున యిటీవలనే యితనిని డక్కాలో మిటుఫర్డు వైద్యశాలకు పంపిరి. యెన్నను యితడు యీవైద్యశాలలో చనిపోయెను.

## ఉత్కళములో కాంగ్రెసు ఉద్యమము- శిక్షలు

కటకు, మార్చి 13:—

మొన్న నిక్కడ పత్రికలవారి సభజరిగినది. ఆ సభలో ఉత్కళ ప్రభుత్వము ప్రధాన కార్యదర్శి యిటుల తెలిపెను.

ఉత్కళములో కాంగ్రెసు ఉద్యమమునకు సంబంధించిన అల్లరులు ప్రారంభమైన పిమ్మట యీ రాష్ట్రములో అధికారులు విచారణలేకుండానే 337 మందిని చెరసాలలో డిటెన్యూలనుగా నుంచిరి. 1164 మందిమీద తేబడిన కేసులను విచారణచేసిన మేజిస్ట్రేటులు వీరి కందరికిని శిక్షలను వేసిరి.

# రైల్వే రాకపోకలు

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

| బండి పేరు | బయలుదేరువేళ | వచ్చువేళ |
|---|---|---|
| కలకత్తా మెయిలు | సా. 5 15 | ఉ. 8 50 |
| గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్ | ఉ. 7 30 | రా 7 35 |
| పూరీ ప్యాసింజరు | రా. 7 40 | ఉ. 12 10 |
| వాల్తేరు ప్యాసింజరు | ఉ. 8 45 | రా. 7 15 |
| బొంబాయి మెయిలు | సా. 6 40 | ఉ. 6 20 |
| ,, ఎక్స్‌ప్రెస్ | ఉ. 7 45 | సా 6 45 |
| రేణిగుంట ప్యాసింజరు | — | ఉ. 9 45 |
| బెంగ్లూరు మెయిలు | రా. 8 15 | ఉ. 6 5 |
| బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్ | మ. 10 55 | మ. 3 55 |
| బెంగ్లూరు ప్యాసింజరు | ఉ. 6 0 | రా. 8 40 |
| బెంగ్లూరు ప్యాసింజరు | రా. 9 5 | ఉ. 5 40 |
| అర్కోణం ప్యాసింజరు | సా. 5 30 | — |

యస్. ఐ. రైల్వే సెంట్రల్

| | | |
|---|---|---|
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | రా. 8 0 | ఉ. 6 35 |
| మల-కో. ఎక్స్‌ప్రెస్ | రా. 7 10 | ఉ. 7 15 |


## టెండరు నోటీసు

జ్యూయలాజికల్ గార్డెన్సులోనున్న జంతువులకు, పక్షులకు 1943-44 సంవత్సరములో ఆహార పదార్థములను సరఫరాచేయుటకు, మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే, రిప్పన్ బిల్డింగ్సులోని తమ ఆఫీసునందు ది 22-3-48 వ తేది సాయంత్రం గం. 3 ల వరకు టెండర్లు తీసుకొనబడును.

టెండరుఫారము 1 కి రు॥ 1/- చొ॥ హెల్త్ ఆఫీసరుగారివద్ద చెల్లించి తీసుకొనవచ్చును. ఈ మొత్తము వాపసు యివ్వబడదు.

కార్పొరేషను ఖాతావారు రు 200/- లు చెల్లించి, సదరు రసీదును టెండరుతోను జతపర్చవలెను.

మద్రాసు కార్పొరేషను 10-3-1948. } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు.

బహిష్కృత తిరిగి ప్రారంభమౌతుంది. మెస్మోలో (రిజిష్టర్డు) ఒక్కరోజులో బహిష్కృత ఉత్పత్తులను, మంత్రాలతంత్రికం నిర్మూలనా ఫలితాలు. గర్భనిరోధానికి శాశ్వతమైన మందు. హా. 2-8-0. అమ్మకాలు ఇంగ్లీషులో వాడుకోవడి.
Dr. B K. BHADURY, Sirajganj. (Bengal) B. A. R.

షేన్సో గవర్నమెంటు రిజిష్టర్డు. ఋతుస్రావం ఏ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గంటలలో సరిచేస్తుంది. ఖరీదు రు2. పి.పి.9 అ. ఇంగ్లీషులో వ్రాయబడినది. వివరములకు రిప్లయి అంగీకరించబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1) Cal. Branch: 126/2, Hazra Rd., Kalighat. ప్రతినిధులు:—అప్పు అండ్ కో, ఆర్కిడ్ రోడ్, మద్రాసు. హరి అండ్ కో, 93 సైదాపేటదారు, మద్రాసు.

ఆర్షరసాయనశాల, మూర్తి ల. ఆయుర్వేదామృతములకు నిలయము



# కిరసనాయిలు పొదుపు



## లాంతరు

ఇండియాలో హరికెన్ లాంతర్లు 5 కోట్లకు మించిపున్నవని అందనా వేయబడినది. ఈ లాంతర్లు ఉపయోగించే వారందరూ—యీ క్రిందవుదహరించిన అతి సూక్ష్మనియమాలను అనుసరిస్తే—విలువైన కిరసనాయిలును యెంతో పొదుపు చేయవచ్చును.

(ఎ) గాజు చిమ్నిని ప్రతిరోజూ పరిశుభ్రముగా తుడుస్తూవుండండి. మసిబట్టిన చిమ్నీ, అంటే సాధారణంగా కావలసిన దానికన్నా పెద్దకాంతి కావలసి వస్తుంది.

(బి) సరిసమానంగా వెళిగేటందుకుగాను వత్తిని తరచుకత్తిరిస్తూవుండండి.

(సి) వత్తిని కాలడానికి యెంత తక్కువగా అట్టిపెట్టవానికీ వీలో అంత తక్కువగానే వుంచండి. సామాన్యమైన అవసరాలకు అంగుళంలో ఎనిమిదవ వంతు వత్తి చాలును.

(డి) లాంతరులో కిరసనాయిలువు

# ఆంధ్రా పేపరు మిల్లు కంపెనీ లిమిటెడ్, రాజమండ్రి.

## వాటాదారులకు విన్నపము

కంపెనీ డైరక్టర్లు అయిన శ్రీరావ్ సుఖ్ రాయ్ కరుండియా, శ్రీ కాంతీలాల్ నిరాల్ చంద్, శ్రీ డాక్టర్ ఢాంకర్ గార్లను 5-2-43 సంవత్సరం తేదీని మనకున్న అనుమానములను నివృత్తి చేసికొనుటకు యిష్టాగోష్ఠి సమావేశములో మేము కలిసికొనియున్నాము.

వారితో కంపెనీ వ్యవహారములను విపులముగానున్న, బహిరంగముగానున్న చర్చించి యీక్రింద వుదహరించబడిన అన్ని సంగతులు వారివల్ల మేము తెలిసికొనియున్నారము.

షేర్ల వివరము:—మొత్తము కంపెనీలో వున్న షేర్లు 20 వేలు. అందులో 9151 షేర్లు మాత్రము యిదివరలో మనకు అమ్మబడి, మిగతావి అమ్మకము కాక నిల్వవున్నవి. 2576 షేర్లు దయారాం అండు సన్స వారి మేనేజింగ్ ఏజెంటుకాలములో రద్దు చేయబడినవి. అటు రద్దు అయిన షేర్లు 2576 న్ను ఖైతాన్, ఆట్టే అండు కంపెనీవారు వారి స్నేహితులచేత షేరు 1 కి రు 100/-లు చొప్పున కొనిపించినారు. అమ్మకము కాక నిల్వయున్న షేర్లలోకూడ 5427 షేర్లను షేరు 1 కి రు 100/-ల చొప్పున సదరుఖైతాన్, ఆట్టే అండు కంపెనీవారు తమ పలుకుబడిని ఉపయోగించి అమ్మకము చేయగలిగిరి. ఇంకను 2546 షేర్లు అమ్మకమునకు నిల్వయుండియున్నవి.

దయారాం అండ్ సన్సవారి మేనేజింగ్ ఏజెంటుకాలములో కంపెనీకైన అప్పు రమారమి రు 16 లక్షల 70 వేల రూపాయలు. సదరు అప్పు రు 16 లక్షలకు మాత్రమే ఖైతాన్ ఆట్టే కంపెనీవారు సెటిల్ మెంటు చేసినారని విని మేము ఎంతయో ఆనందించుచున్నారము. ఇందువల్ల కంపెనీకి 70 వేల రూపాయలు లాభము కలిగియున్నది. రద్దు కాబడియున్న షేర్లు 2576న్ను, యిదివరలో యిన్యూ కాబడి నిల్వయున్న షేర్లలో 5437 అమ్ముటవలన కంపెనీకి రు 6,29,455) లు వసూలు అయియున్నది. ఇంకను ఆబాపతు రు 2,71,350 లు వసూలు కావలసియున్నవి కాబట్టి కంపెనీకి సదరు విధముగా 8 లక్షల రూ॥లు ధనము చేకూరియున్నది. నిలవ యున్నటువంటి 2536 షేర్లుకూడ అమ్మినపెట్ల మన కంపెనీకి రు 2,53,600 లు చేకూరగలవు. యీ విధముగా రద్దుకాబడిన షేర్లున్ను యిన్యూ కాబడి నిల్వయున్న షేర్లున్ను అమ్మకంవల్ల కంపెనీకి 10½ లక్షల రూపాయలు (పదిన్నరలక్షలు) ఆదాయము చేకూరును. సదరు సొమ్ము డిబెంచర్ల బకాయి వడ్డీనీ, కొంతవరకు యితర బాకీలు తీర్చుటకున్ను, మిగతా సొమ్ము మిల్లురోజువారీ పని చేయించుటలో అవసరమగు పెట్టుబడికిన్ని వుపయోగపడును.

కాగితము ధర విస్తారముగా పెరిగిన యీ రోజులలో మిల్లుకు ఏ విధమగు ఆటంకము లేకుండా పనిచేయించుచగలిగినందుల కంపెనీ యొక్క బాకీలు కొద్దికాలములోనే తీర్మానము కాగలవు. కాబట్టి అందరు వాటాదార్లనున్ను మేము కోరునది ఏమనగా మిల్లు జయకరముగా పనిచేయుటకు సర్వవిధముల తోడ్పడవలయునని విన్నవించుచున్నాము.

దయారాం అండ్ సన్సవారు తమ మేనేజింగు ఏజన్సీపదవికి రాజీనామా యిచ్చియుండుటచేత కంపెనీకి ప్రస్తుతం మేనేజింగు ఏజెంట్లు లేరు. ఖైతాన్ ఆట్టే కంపెనీవారు డిబెంచరు ట్రస్టీలకు ఏజంట్లుగా మాత్రము పనిచేయుచున్నారు. వారు మిల్లు పనిచేయుటకుగాను కావలసిన ముడిసరుకులు సంపాదించుటలో తీసికొనుచున్న శ్రమ తెలిసికొని కంపెనీకి వారు చేయుచున్న సహాయమునకు మిక్కిలి సంతోషించినాము. కొన్నికొన్ని సామానులు ప్రస్తుతము మార్కెటులో సందర్భము కానప్పటికిని వారు తమ పలుకుబడినంతయు వుపయోగించి యితరత్రా ఏదోవిధముగా సంపాదించి మిల్లును పని చేయించుచున్నారు.

మనము యిప్పుడు మేనేజింగు ఏజెంట్లను నియమించవలసి యున్నది. తమకు మేనేజింగు ఏజెన్సీ దయారాం అండు సన్సవారి వల్ల ట్రాన్సఫరు పొందుటకు అవకాశము వుండి యున్నప్పటికిన్ని, అట్టి అవకాశమును ఖైతాన్ ఆట్టే కంపెనీవారు వుపయోగించుకొని యుండనందుకు మేమంతా చాలా మెచ్చుకొనుచున్నారము. దయారాం అండ్ సన్సవారియొక్క మేనేజింగు ఏజెన్సీ మరతులు వాటాదార్లకు మిక్కిలి నష్టకరములని సంగతి తమందరకువిశదమే. డైరక్టర్లతో యీ విషయము చర్చించగా యిదివరలో మనకు వచ్చిన అఫర్లకన్న లాభకరమైన మరతులే కాకుండా వాటాదార్లకు చాలా అనుకూలములైన మరతుల పైన ఖైతాన్ ఆట్టే కంపెనీవారు మేనేజింగు ఏజెన్సీ తీసికొనుటకు అంగీకారము కనబరచుచున్నారని తెలిసికొనుటకు ఎంతయు సంతసించుచున్నారము.

వాటాదార్లందరు కంపెనీ వ్యవహారములన్నియు యితటినుండి స్వయముగా తెలిసికొని మిల్లుయొక్క భావిభాగ్యోదయమునకు తోడ్పడుదురు గాక!

ఇట్లు,
పాటిబండ్ల రామమూర్తి బి. ఏ., వకీలు,
బెజవాడ.

చోరగుడి వెంకటకృష్ణారావు బి ఏ., బి ఎల్. వకీలు, రాజమండ్రి.

తాడేపల్లి శ్రీరాములు, మేనేజింగుడైరక్టరు, ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం.

యుక్లపూడి తిమ్మరాజు, జమీందారు, తణుకు.

బోడా వెంకటరత్నం, మర్చెంటు అండ్ బ్యాంకర్, తాడేశ్వరం.

నాళం రాజారావు, మర్చెంటు, రాజమండ్రి

వి. శివయ్యశాస్త్రి, రాజమండ్రి.

మారిన సుబ్బారావు, యం. యల్. ఏ. రాజమండ్రి.

కక్కిరాల రామారావు, మర్చెంటు, రాజమండ్రి.


రూ 60,000 ల ఆభరణాలు
యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియుటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత చెవిపోగులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక శాంపిలు సెట్టును యీత్రగింపు తీసివేయక మునుపే వ్రాసి కొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మలుగల క్వాటలాగు, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)

MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

జమున
మూలికామలం

పుండ్లు, కోలలు, కాల్పులు, గజ్జి, కర్నాస్, చర్మ, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, యిని అని అనేక సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది వేరేదియులేదని హిందూదేశమందంతటను ఖ్యాతిగాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును.
పెద్ద డబ్బి 12 అ॥ చిన్న డబ్బి 2½ అ॥
పిశే కెమికల్ వర్క్స్, గుంతకల్.

నూరు సంవత్సరముల ప్రసిద్ధి




నే సేవింపుడు.
అందరి కిమ్మటులభ్యము దొరకును.
ఈశ్వర ఫార్మసి, పో. బా. 127 మదరాసు.

"రితు దేని"
బహిష్టు నిలిచిపోయినా 6, 6 మాసముల వరకు బలవంతముగా ఆగివచ్చిన గర్భంకల్ల నిలిచినా 6 గం.లలో యథాప్రకారంగా ఋతుస్రావం కలుగజేస్తుంది వెల రు. 2/- పి. పి 0-9-0 పం తానినిరోధిని: ఉదయిం గర్భంరాకుండ చేయును. శాశ్వతముగా రు. 8-8-0 తాత్కాలికంగా రు. 2/- వి. పి. 0-9-0 ఇంగ్లీషులో వ్రాసుకోండి. విదేశానికి వి. పి. ఖ. తీసికోబడును.
Kaviraj S. K. Chakravorty, F.D.S.
P. O. Sirajgunj, Bengal.


# వార ఫలాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులు

మార్చి 15 మొదలు 21 వరకు

### గ్రహస్థితి

రవి. (మీనం) చంద్రుడు. (మిథునం, కటక, సింహములు) కుజుడు. (మకరం) బుధుడు. (కుంభం) శుక్రుడు. (16 నుండి మేషం) గురువు (మిథునం) శని. (వృషభం) 15 గురు చంద్రసమాంశ. 17 కుజ చంద్రులు ఎదురు.

### ధరలు

పట్టు ఉన్ని ప్రత్తి (బ్రోచి) నూలు.

పట్టు, ఉన్ని కొంచెము హెచ్చుతో నిలచియుండును. కాటన్ స్పెక్యులేషన్ కొంత కష్టముగ యుండును. 15 కొంచెము తగ్గి మరల హెచ్చవచ్చును. నూలు తగ్గినట్లు తోచును కాని తగ్గక క్రమిణా కొంచెము కొంచెముగ హెచ్చుచునే యుండును. ముతకనూలుకు గిరాకి త్వరగ హెచ్చును.

### బంగారు, వెండి

బంగారు ప్రోత్సాహకరముగ యుండును. వెండి స్పెక్యులేషన్ తీవ్రముగయుండును. 17 నుండి క్రమిణా వెల హెచ్చును.

### వాటాలు

చలామణి క్లిష్టముగ యుండును.

### ధాన్యములు-ఆహారవస్తువులు

ధాన్యములు కొంచెము హెచ్చుతో నిలచియుండును. నూనెధాన్యములు (వేరుశనగ, ఆముదము, అవిశెలు) ధరలు క్రమేణా హెచ్చును. తీవ్రవస్తువులు క్రమేణా తీవ్రముగ ధరలు హెచ్చును.

### లగ్నఫలములు

మేషం—(అశ్వని, భరణి, కృత్తిక 1.)

ఈ వారంలో 16 నుండి మీరు క్లిష్టపరిస్థితులను ఎదుర్కోవలసి యుంటుంది వృత్తి వ్యాపారాలూ, ఆర్థికస్థితి మేలుగానే యున్నా ఉత్సాహంతో యత్నకార్యాలు జరుపలేక పోతారు. ఉద్యోగం సమాధానంగా యుండదు. మిత్రులతో భేదాభిప్రాయాలు, యిరుగుపొరుగుతో అపవాదం కలుగవచ్చు. నూతన యత్నం, పరిష్కారాలు పైవారానికి మార్చుకోండి.

వృషభం:—(కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర, 1, 2) ఈవారంలో ముఖ్య కార్యక్రమం అంతా 18 లోపుగానే ముగించుకోవడం మంచిది. 19 నుండి వృత్తి వ్యాపారాదుల్లో ఆటంకం, కాలవిలంబం కలిగే సూచన లున్నవి. పెట్టుబడులు, ధనాభావంవల్ల అనుకున్నట్లు సాగవు. ఆరోగ్యం కూడా అంతబాగా యుండదు. ప్రయాణం ఆపుదల అవుతుంది. స్నేహితులకు సమయంలో సహాయం చేయలేకపోతారు.

మిథునం:— (మృగశిర 3, 4 పాదాలు ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు) ప్రస్తుతం మిమ్ముసరించి ఎవరేమనుకున్నా గమనించవద్దే నడుచుకోండి. మనస్సు పోయినట్లల్లా పోవద్దు ఈవారంలో 16, 17, 18 తేదీల్లో తప్పు యత్నకార్యాలు సుముఖంగానే జరుగుతవి. శుభకార్యంవల్ల ఖర్చు హెచ్చుతుంది. సమయానికి సహాయం అందడంవల్ల ఆర్థికంగా గట్టుకోకలుగుతారు. ప్రయాణం 15 తర్వాత సాగదు, 20. 21 జయం శుభవార్త.

కర్కాటకం:—(పునర్వసు 4 పాదం పుష్యమి, ఆశ్లేష) ఏదిప్రాప్తమో దానితో తృప్తిపడడం మంచిది. త్వరపడి అడుగులు కాలు వేయకండి. విచారిస్తారు. ఈ వారంలో 19 నుండి మీవల్ల మేలుపొందినవారుకూడా మీకు విముఖత చూపడం మీరు గ్రహించ కలుగుతారు. మనస్సు జుగుప్సకు కారణాలు ఏర్పడుతవి. వృత్తి వ్యాపారాల్లో పొరపాట్లు అనవసరఖర్చులు కలుగుతవి. ప్రయాణం18లోపుగాలాభకరం.

సింహం:—(మఘ, పుబ్బ, ఉత్తర 1) ఈవారంలో 16, 17 ల్లో తప్ప యత్నకార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతవి. ప్రయాణం 18 నుండి లాభిస్తుంది. ప్రతికక్షులు మీ వ్యూహం దుర్భేద్యం అవుతుంది. వృత్తి వ్యాపారాల్లో లాభం, ఉద్యోగంలో ఉత్సాహం కలుగుతుంది. కర్చుకు లక్ష్యం నేయరు. సమాజంలో పేరు హెచ్చుతుంది. 15 వ్యాపారలాభం. 19, 20 యత్నకార్య జయం, సంతోషం.

కన్య:—(ఉత్తర 2, 3, 4; హస్త, చిత్త 1, 2) భాగ్యరాజ్యాల్లో శని గురువుల ఋజువర్తనం మీకు లాభిస్తుంది. ఉత్సాహంతో పనిచేయండి. అసాధ్యమని కూర్చోవద్దు. ఈ వారాంతంలో కొంత ఆరోగ్యం తిగ్గినా వరమానం బాగాయుంటుంది. వ్యాపారం లాభకరంగా యుంటుంది. ప్రయాణం తలపెట్టవద్దు. చరాస్తి పరిష్కారం, నూతన యత్నం 18 లోపుగా లాభకరం.

తుల:-(చిత్త 3, 4; స్వాతి, విశాఖ 1,2,3) ఎన్నోరోజులుగా కష్టాలు పడిస్తూనే యున్నారు. మీపట్ల ఈ సమాజం వృథా పోదని నమ్మండి. ఈ వారంలో కుటుంబంలో అసమాధానాలు కలిగినా వృత్తివ్యాపారాలు కొంతవరకు ప్రోత్సాహకరముగానే యుంటై. సారస్వతయత్నం, విద్యార్థులకు చదువూ బాగా సాగుతుంది. ప్రయాణం అనుకున్నట్లు సాగదు.

# బెజవాడ పురపాలక యెన్నికలు

బెజవాడ, మార్చి 12:— కృష్ణా గుంటూరుజిల్లాల జిల్లాబోర్డులు పునర్నిర్మాణము చేయవలసినదిగా బ్రహ్మశ్రీ గుమ్మడిదల వెంకట సుబ్బారావుగారు మద్రాసు ప్రభుత్వమునకు వ్రాయగా 1943 సం॥ జులై నెల వరకు సదరు పునర్నిర్మాణ విషయము వాయిదా వేయియున్నామని మద్రాసు ప్రభుత్వమువారు జవాబు వ్రాసియున్నారు.

(స్వ. వి.)

# గ్రంథపరిచయం

సిద్ధాశ్రమం

[కవి: శ్రీ ఏటుకూరి వెంకటనరసయ్య. ఖరీదు రూపాయి. ప్రతులకు నిడుబ్రోలు ఎడ్వర్డు బోర్డుహైస్కూలులో తెలుపగ పంపిణుడైన కవికి రాయాలి]

సంస్కృతంలో రామభద్ర దీక్షితుని జానకీపరిణయం మన కళాపూర్ణోదయంవలె చిత్రంగా వుంటుంది. అసలు కళాపూర్ణోదయంలోని ఆతబ్బిబ్బు 'జానకీపరిణయం' పునాదిమీదనే జరిగిందా అనిగూడా అనిపిస్తుంది. దాన్ని మాతృకగా తీసుకుని యీ కవి ఈ గ్రంథాన్ని రచించారు. ఈ కవికి అపారమైన సాధనాబలమూ, దానికి తగ్గ హృదయసంపత్తీ ఉన్నవి. పంచకావ్యాలూతీరి పటుత్వంగలశైలి. పట్టించల్లా బంగారంచేయగల పత్తానుకవి ప్రదర్శించుతున్నాడు.

కళావిధి

[కీ॥ శే॥ జగ్గయ్యచౌదరిగారుకవి. ఖరీదు రూపాయి.]

కీ॥ శే॥ జగ్గయ్య చౌదరిగారు 1930 ప్రాంతాల్లో వ్రాసిన 16 ఖండకావ్యాలను వారి భావమరిది జంపాల శ్యామసుందర ప్రసాద్ గారు యిటీవల పైపేరుతో ప్రచురించారు. జగ్గకవి నటుడుగా కూడా రాణించినవాడు. వీరి కావ్యధోరణి, 'మరియు చిక్కన కాక, మరియు పల్చనకాక' అందరిస్తుంది. రచనలో ఇంకా పరిపక్వం తెచ్చుకునే రోజుల్లో యీయనకు పాపం, నూరేళ్లూ నిండడం శోచనీయం.

చెకోవ్ కథలు:

[శ్రీ విద్వాన్ విశ్వం, నవ్యసాహిత్యమాల, అనంతపురం. అర్థరూపాయి] ప్రపంచ ప్రసిద్ధుడైన చెకోవ్ కథల్లోంచి ఆరు కథలను ఏరి విశ్వంగారు అనువాదం చేశారు కథల్ని ఏరుకోడంలో సున్నితమైన అభిరుచీ, అనువాదంలో, శ్రద్ధా, సారళ్యమూ, ఇంకా వుంటే బావుండేది. ఈ సంపుటంలోని 'ఆటనెలది' 'వేశ్య' అనే పేరే నాడో భారతిలో సుష్ఠుగా అనువాదం అయిఉంది గూడాన. —రుక్మిణీనాథ్.

వృశ్చికం:-(విశాఖ 4 అనురాధ, జ్యేష్ఠ) ఈ వారంలో మీ ఆరోగ్యం ఆర్థికస్థితుల బాగానేయున్నా మనస్సు చంచలంగా యుంటుంది. ఖర్చు విపరీతంగా ఉన్నా లోపం జరుగదు. మీ మంచితనం వృథా పోదు. మిత్రులు సమయంలో ఆదుకుంటారు. ఉద్యోగంలో కొంతశ్రమ హెచ్చుతుంది ప్రయాణం లాభించదు. 17, 18 తలనొప్పి, వికారం. 21 అపవాదు.

ధనుస్సు:-(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం) ప్రస్తుతం మీ గ్రహబలం కొంత అనుకూలంగా యుండడం చేత అవకాశాన్ని వినియోగించుకోవడం అవసరం. ఆరోగ్యం బాగానే యుంటుంది. ఖర్చుకు మించిన వరమానం సంపాదిస్తారు. మిత్రులు పరిచయములు, సంతోషం కలిగిస్తాయి. ప్రయాణం 15, 16 లాభకరం. ఆహార విహారాల్లో జాగ్రత్తవల్ల ఆరోగ్యం సర్దుబాటు అవుతుంది.

మకరం:-(ఉత్తరాషాఢ 2,3, 4; శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు) ఈ వారంలో మీ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులు మేలుగా యుండవి. వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో జరుపకలుగుతారు. ప్రతికక్షులు మెత్తబడతారు. ఉద్యోగ నౌకరీలు మాత్రం సమాధానంగా జరుగవు. ప్రయాణం, ప్రయాణోద్యోగం 18 లోపుగా లాభకరంగా యుండుంది. చదువు సాగదు. నూతనయత్నం చరాస్తి పరిష్కారం 15, 17, 18 లో లాభకరం.

కుంభం:-(ధనిష్ఠ 3, 4 శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు) ఈవారంలో మీరు లేనిపోనిసందేహాలకూ, దురూహలకూ లోనకావద్దు. ధైర్యంతో ముందుకుపొండి. వృత్తివ్యాపారాల్లో మేలుకలుగుతుంది. ఆరోగ్య పరిస్థితులు మేలుగా యుండవి. విద్యార్థులు శ్రద్ధతో చదువుతారు. అధ్యాత్మిక చర్చలు జరుగుతుంది. చిన్నప్రయాణం, చుట్టాలవల్ల సంతోషం కలుగుతుంది. 17 శుభవార్త.

మీనం:- (పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర, రేవతి) ఈ వారంలో 18 దాకా వృత్తివ్యాపారాల్లో కొంత ఆటంకాలూ, తాత్కాలికంగా శ్రమకలిగినా 19 నుండి ప్రోత్సాహకరంగానే యుంటవి. తలపని తలంపుగా 'కారు' అనుకున్నది నెరవేరడంవల్ల సంతోషం కలుగుతుంది. ఉద్యోగం ఉత్తమంగా యుంటుంది. ప్రయాణం వెనుకబడుతుంది. విద్యార్థులకు చదువుమీద మనస్సు నిలవదు. 19, 20 యత్నసిద్ధి.

# రాజపుత్రస్థానానికి ప్రత్యేకవిశ్వవిద్యాలయం

## సర్ మిర్జా ఇస్మేలు ఆశయం

జయపూరు, మార్చి 13:—

రాజపుటానాకు ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయము ఉండాలని దాని ప్రధాన కార్యాలయం జయపూరులో నుండాలనే ఆశయమును జయపూరు సంస్థానపు మంత్రి సర్. మిర్జా ఇస్మేలుగారు జయపూరు మహారాజా కాలేజి వార్షికోత్సవమునకు అధ్యక్షత వహిస్తూ తెలిపిరి. కొత్త విశ్వవిద్యాలయం వ్యవహారములలోను ప్రొఫెసర్లు యితర సిబ్బందియొక్క నియామకములోను రాజకీయ పక్షపాత విభేదాలు విపరీంపబడునని చెప్పిరి. (ఆ. ప్రె.)

# ఇండియాలో పత్రికాస్వాతంత్ర్యం

## టర్కీ ప్రతినిధి మురిసిపోతున్నాడు

ఢిల్లీ, మార్చి13:—

అంకారానుండి యీ దిగువ కేబిలువార్త వచ్చింది:—

ఇండియావచ్చి పోయిన టర్కీ పత్రికా సంపాదకుడు ఎస్. సాదకుగారు 'అక్కాము' అను పత్రికలో యిట్లు వ్రాసిరి:—

ఇండియాలో అందరు టర్కీ రాయబారులకు చూపిన గౌరవాభిమానాలకు చాలా సంతసించుచున్నాము.

"మా రాకవలన తమ పార్టీ రాజకీయ తగవులు పెంచి లాభం పొంద జూచినవారు త్వరలోనే తమ పొరబాటు గ్రహించిరి.

"ఇండియాలో పత్రికలకు గల స్వాతంత్ర్యము మాకు ఆశ్చర్యము కలిగించింది. మాకు ప్రభుత్వమువారి విందులలో ఇండియా గూర్చి బాగా తెలియదుగాన గ్రామాలలో తిండిలేక మాడుచున్న ప్రజలను, జెయిళ్ళలో వున్న జాతీయవాదులను చూపించాలని కొన్ని ప్రతికలు ధైర్యముగా వ్రాసినవి.

"ఇండియా వేలకొలది భిన్నాభిప్రాయాల కవకాశం గల చిత్రమయిన దేశము".

# భారతజాతీయ లిబరలు ఫెడరేషను సభ

బొంబాయి, మార్చి 13:—

భారతజాతీయ లిబరలు ఫెడరేషన (మితవాదపక్షము వారి 24 వ సమావేశము) బొంబాయిలో యీ నెల 25 వ తేదీన జరగును. సన్మాన సంఘము యేర్పరుపబడుచున్నది.

# నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"వివలైన్ హైరాయిలు" (రిజిస్టర్డ్) ఇంజెక్షనులు యెంత నెరసినా సరే, ఆమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సం॥రములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సు చేయబడినది. రంగు వేయడం మానివెయ్యండి. నేటినుంచే వివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3/-లు, చిన్న సీసా రు 1/15/-. రూడు సీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో, 286, చైనాబజారురోడు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జే. సేఠ్, 2, జెడర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

హోల్‌డిస్ట్రిబ్యూటర్లు:—S. P. CO., P. O Box 10006, Calcutta.

"సిఫిలినో" విషరహితమైన సమాధానకరమైన అద్భుతమయిన కవిత చికిత్స రక్తాన్ని శుభ్రపర్చి, కొత్తరక్తాన్ని పట్టించి, జీవితమే కోల్పోతున్నదనుకున్నవారికి యివ్వబడును. వెల రు 2/4, పి. పి. ఉ. 9/-

"విగోరాల్" కోల్పోయిన జీవశక్తి, నపుంసకత్వమునకు, మరపును, అలసట, గుండె బలహీనతకు ప్రత్యక్షమైన ఔషధము. మనోశక్తిని వృద్ధిచేసి, ఇంద్రియశక్తిని, ఆకలి, రక్తాన్ని పట్టిస్తుంది. పోయిన నష్టమును పూరియిస్తుంది. దానియొక్క అద్భుతమైన గుణాన్ని పొంది, స్వంతంగా సౌఖ్యము అనుభవించండి. వెల రు 2-10-0, పి. పి. అ. 9/- ఇంగ్లీషులో వ్రాసుకొనుడు. బదేశాలకు లిస్టు పిలిచి. అంగీకరింపబడును.

HIMALAYAN RESEARCH LABORATORY,
SIRAJGUNJ - BENGAL.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

దీనికి తాత్పర్య విశేషార్థ వివరణ పారాంశ సహితముగా రచియించిన

# శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కద్దరుబైండు వెల రూ. 2-0-0.

ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-5-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడవు.

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.


AS SUPPLIED TO H.M. TROOPS on ACTIVE SERVICE




క్వీన్ ఆనీ - రిస్టు మాడల్
దృఢమైన కీలెస్ లివర్ గడియారం.
నికిల్ సిల్వర్, ఎవర్ బ్రైట్ స్టీల్ బ్యాక్ ... రు. 37

క్వీన్ ఆనీ - జేబుగడియారం
దృఢతమమైన కీలెస్ లివర్ గడియారం.
నికిల్ సిల్వర్, సాధారణ డయలు ... ... రు. 37

బయట పరిస్థితులలో దీర్ఘకాలం పనిచేయటానికి, ఎంత మొరటుగా వాడినా సరియైనకాలం నూపటానికి, కండు ఆకర్షణీయమైన గడియారాలు.

WEST END WATCH CO.
BOMBAY CALCUTTA



వృద్ధాప్యములో సంతృప్తి .....
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్స్, నెం. 9 లాల్‌బజార్, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
బ్రాంచి ఆఫీసు:—విసింబోరోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:—1101, కుర్నూలజార్, హైదరాబాద్ (దక్కన్).

శ్రేష్ఠమైన వజ్రములు
పరంబంగారు ఆభరణములు
స్వచ్ఛమైన వెండి సామానులు
వసుమర్రి కన్నయ్య శెట్టి & సన్
218 చైనా బజారు రోడ్, మదరాసు.

కొద్ది ప్రతులు మాత్రమే గలవు. త్వరపడుడు!!

అనుభవ హోమోపతి వైద్య చింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు పేర్వురు భాగములుగా తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు. 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధ మియ్యవచ్చును. ఇయ్యది హోమోపతి వైద్యకళాశాలధార్మిక పాఠ్య గ్రంథము. వైద్యునకు అత్యవసరమైన గ్రంథరాజము. నిరపాయకరమగు విధమున యింజెక్షను మందులు తయారుచేయు విధానము, యింజెక్షనుచేయు విధానము యిందు విపులముగా వ్రాయబడినవి. దీని వెల రు. 3-0-0.

N. B. కాగితము ధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.

హోమోపతి మెడికల్ హాల్,
కింతాడకోటపాడు పోస్టు, విశాఖపట్నం జిల్లా.

# ఉచితం

కెట్టుబడిగాని క్రమంగాని లేకుండా, నెలకు రూ. 100 లు మొదలు రూ. 300 ల వరకు సంపాదించు కొనగోరువారు ఉచితంగా పరిశుభ్రమైన వివరాలకు, నామ కొనుడు. (2-80)

FANCY NEW GOLD WORKS,
Post Box No. 282, (A. P.) Lahore.

మనుష్యశరీరమునందుయిన ఆంధ్రూసు పద్ధతిగా ఒక గ్లాసు నీళ్లతో వుంటే బాగా తాగుటయైనను, లేటగానైనను, ఆరోగ్యవంతంగాను వుండదు కనుక పొట్టంతా శరీరస్థితిలో ఉంచవస్తు పద్ధతి తప్పు, పరిశుభ్రం కూడా అవుతుంది. తరచుగా ఉండాలన్నా, మొదడు చురుకుగా పనిచేయాలన్నా మొట్టమొదట కావలసినవస్తువు ఆంధ్రూసు. బహుశా పారిశుభ్రతకంటె కూడా అంకోపారిశుభ్రత ముఖ్యమైనది. సకలదేశాలలోను వుండే వేలకొలది జనులు, అనవసరమైనంత తరచుగా ఆంధ్రూసు గ్లాసును నీళ్లతో, తప్పక ఆరోగ్యమును పదిలంగా పరిపోసుకుంటున్నారు.

మొదట, ఆంధ్రూసు మీ నోటిలో, పాలుకను తుద్రం చేరి తేలపర్చును.

పిమ్మట, ఆంధ్రూసు కడుపులో చేరుకొని, అన్నమును నరిగేయును.

తరువాత, ఆంధ్రూసు లివర్‌కు బలం కలిగించి పిత్తమును దర్కగా దిద్దును.

చిట్టచివర, మీ అంకోపారిశుభ్రతను పూర్తిచేయుటకై మీ ప్రేగులను నిష్ఠగా శుద్ధపరచును. కష్టకారణములైన విషమాల నది తుడిచిపెట్టును. మలబద్ధకం లేకుండా చేయును. రక్త శుద్ధికలిగించును. చర్మమును శుభ్రపరచును.

అంకోపారిశుభ్రతకోసం మీరు సక్రమంగా తినుకోవలసినది

ANDREWS
LIVER SALT
ఆంధ్రూసు లివర్ సాల్టు
ఆరోగ్యకర పానీయం—బలవర్ధకవిరేచనకారి
Health Drink — Tonic Laxative



Allenburys

అలెన్‌బరీస్‌వారి పేరొందిన సరకులు దొరకటం చాలా కష్టం. కొన్ని యుద్ధకాలంలో అసలు దొరకవు. ఇంతకాలం నమ్మకంగా పనిచేసిన యీ సరకులు, సదుపాయం యేర్పడిన వెంటనే యథాప్రకారం బాగా సరఫరా యగునని భారతీయులు పూర్తిగా నమ్మవచ్చును.

Allenburys

FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA

Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA


# ఆంధ్రదేశ వార్తలు

## బరంపురము

మార్చి 10:— బరంపురము మ్యునిసిపాలిటీ 8 వ వార్డు కౌన్సిలరు అయిన శ్రీ గాడె బలరామదాసు (బి. ఏ.) గారి అకాల మరణ కారణముగా ఖాళీ అయిన ఆస్థానమునకు వారి సోదరులైన శ్రీ గాడె నారాయణమూర్తి (అడ్వొకేటు) గారు పోటీ లేకనే ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

## పాలకొల్లు

మార్చి 10:—పాలకొల్లు మునిసిపల్ ఎలిమెంటరీస్కూలు టీచర్సు యూనియన్ పదుర్థ వార్షికోత్సవము మునిసిపల్ చైర్మన్ గారగు శ్రీ జోన్నల వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను బాలికా పాఠశాల భవనమున జరిగినది. అధ్యక్షుని ప్రారంభోపన్యాసానంతరము పలువురు వక్తలు వుపన్యసించిరి. తరువాత బాలికలచే నాట్యము చేయబడెను. (స్వ. వి.)

## నరసాపురం

మార్చి 13:- పైలరోన్నతి పాఠశాల యొక్క పాలకవర్గపు సామాన్యసభ మొన్నటి దినమున జరిగినది. శ్రీ యర్రమిల్లి నారాయణమూర్తిగారు యేకగ్రీవముగా తిరిగి కార్యదర్శిగా యెన్నుకొనబడిరి ఇప్పుడు వెంకటి నిల్వధనముతో 30,000రూ పాయలు ఫండును స్కూలుకు పాలకవర్గమువారు సంపాదింపగలిగినందుకు మిగుల వీరు వందనీయులు. (స్వ. వి.)

## పాలకొండ

మార్చి 10:-స్థానిక శివాలయమువద్ద శివరాత్రి మహోత్సవ సందర్భమున నిన్నటి దినము నీలానగర వాస్తవ్యులు శ్రీ బెవర వేణుగోపాల నాయుడుగారు, సుమారు మూడు వేల జనులకు అన్నదాన మొసంగిరి.

స్థానిక పంచాయితీబోర్డునందు పనిచేయుచున్న స్కేవి జస్ ఆడవారిని అధికారులు తొలగించి నందువలన ఆయా స్థానములు పొందుటకు అర్హులైనవారు నిరాకరించియుండిరి. సుమారు 10 దినములనుండి వీధులలో తుడుచువారులేక ప్రజలు చాల యిబ్బందులు పడుచున్నారు. పురములో నోటుకములు ఉన్న దినపత్రికలందు అధికారులు యీ విషయములు గమనించవలసి యున్నది. (స్వ. వి)

## మచిలీపట్టణము

మార్చి 12:—బందరు నోబుల్ కాలేజీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా నుండి యిటీవల అకాలమృత్యువు నోట బడినట్టి శ్రీ దర్భా నిత్యానందశాస్త్రిగారి ఛాయాపటము నిన్న సాయంకాలము శ్రీ కాళీపట్నపు నరసింహమూర్తిగారు, నోబుల్ హైస్కూలు ప్రైజులిచ్చు సందర్భమున కాలేజీహాలులో బహిర్గత పర్చిరి ఈ సభకు రివరెండు ఏ. బ్రాగారు అధ్యక్షత వహించిరి.

### కాలేజి విద్యార్థుల యూనియన్

బందరు హిందూ కళాశాల విద్యార్థి యూనియన్ వారి వార్షికోత్సవము మొన్నటి సాయంకాలము ఆంధ్ర విశ్వవిద్యాలయపు తెలుగు డిపార్టుమెంటు ప్రధానులగు శ్రీ పింగళి లక్ష్మీకాంతం, యం. ఏ. గారి అధ్యక్షతను జరిగెను. అధ్యక్షులు లలితకళలు, విద్యార్థుల సంఘముల మీద ఉపన్యసించిరి. (స్వ. వి.)

## నంద్యాల

నంద్యాల, మార్చి 10:—

ఈ పురమున జొన్నల కరువు నానాటి తీవ్రపడుచున్నది. చౌకధాన్యపు డిపోవారిచే ప్రారంభించబడిన మూడు స్టోర్సు నందుసప్ప, పురమున యితరచోట్లజొన్నలు అమ్మబడుటలేదు. ఆస్టోర్సునందైనను బీదపాటులకు కావలసినన్ని జొన్నలు సరఫరా జేయబడుటలేదు. అందు చే పలువురు జొన్నలు లభించక ప్రతిరోజు యింట్లకు తిరిగి వెళ్లవలసి వచ్చుచున్నది.

వాసతీభవనమునందు స్త్రీలకై ప్రత్యేకముగా నేర్పరుపబడిన జొన్నల డిపోచెంత సోమవారం కొందరు స్త్రీలు జొన్నలు త్వరలో లభించక, విసిగి వేసారి, జొన్నలు వేయుచుండిన డిపో కౌకరిపై రాళ్లు విసిరరనియు, తత్ఫలితముగా అతనికి స్వల్పముగా దెబ్బదగిలె ననియు డిపో అధికారులు తెలిపిరి

మార్చి 10:—నంద్యాలపట్టణ హిందూ మహాసభ కార్యవర్గమువారు సోమవారం సమావేశమై అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షులను డాక్టరు శ్యామప్రసాద ముఖర్జీగారి దక్షిణ యిండియా పర్యటనము జేయ నరుదెంచు తరి యీ పురమునకును ఆహ్వానించ తీర్మానించిరి. (స్వ. వి.)

## తుని

మార్చి 12- మహాత్మా గాంధీ గారు పైపక్కపవలన తమ నిరాహారదీక్షనుంచి సురక్షితముగా తమ ప్రతిజ్ఞను నెరవేర్చగలిగినందులకు యీపట్టణమునందలి యావన్మంది వర్తకులు యీనెల 6-వ తేదీని సుమారు 4000 పేదలకు అన్నదానమునూ, భద్రరువర్తకులు సుమారు 200 నిరుపేదలకు వడుకు నూలు వస్త్రముల దానమును కడు నైభవముగా జరిగించిరి.

ధరలనియామకము:— యీ తాలూకా ప్రజలసౌకర్యము నిమిత్తము "డిప్యూటీ తహసీల్దారు వారు వారు యీనెల 7-వ తేదీ ఆదివారము రోజున తినుబడి సరకుల ధరలు అన్నియూ, పైఅధికారుల ఉత్తరవుల ప్రకారం నియామకము చేసి తాలూకా కచేరిలో వాటి జాబితాను కట్టించి సదరు ధరల ప్రకారం వర్తకుల నందరినీ అమ్మవలసినదని దండోరా వేయించినారు. గాని వర్తకులు అప్రకారం అమ్ముటమాని హెచ్చుధరలకే విక్రయించు చున్నారు. గనుక గవర్నమెంటువారు తాము నియమించిన ధరల ప్రకారం వర్తకులు తప్పకుండా అమ్మేటట్టు తగిన యేర్పాటులను వెంటనే చేయుచునియో ప్రజలు అనవసరచేత బాధింపబడుచునే యుందురు. (స్వ. వి)

# కర్నూలు జిల్లాబోర్డు

## అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు

కర్నూలు, మార్చి 12:—

ప్రభుత్వముచే నామినేటు చేయబడిన కర్నూలు జిల్లాబోర్డు సభ్యులయొక్క ప్రథమసమావేశము యీదినం ఉదయం జిల్లా కలెక్టరు శ్రీ యం. శేషాద్రి, ఐ సి యస్ గారి అధ్యక్షతను జరిగెను. సభ్యులందరు రాజభక్తిప్రమాణములు గైకొని పిదప అధ్యక్షుడు బహదూరు టి. ఆర్. రామచంద్రశాస్త్రిగారు రావుబహదూరు బి. పి. శేషారెడ్డిగారిచేతను అధ్యక్షపదవికి ప్రతిపాదించిరి. జనాబు రహమతుల్లాగారు దీనిని బలపరచిరి. మరియొక అభ్యర్థిచేతను యెవరును సూచించలేదు గాన రావుబహదూరు బి. పి. శేషారెడ్డిగారు జిల్లాబోర్డు ప్రెసిడెంటుపదవికి పోటీలేకుండ యెన్నుకోబడినట్లు కలెక్టరుగారు ప్రకటించిరి.

ఆర్లగడ్డ డాక్టరు యం. జే. స్వామియల్ గారును, జనాబు రహమతుల్లా గారును రావుబహదూరు బి. పి. శేషారెడ్డిగారిని అభినందించిరి.

తదుపరి శ్రీ రావుబహదూరు బి. పి. శేషారెడ్డిగారి అధ్యక్షతనుజరిగినసమావేశములో కర్నూలు మున్సిపల్ వైస్‌చైర్మనుగా రను జనాబు మహమ్మద్ ఇస్మేల్‌గారిని సభ్యులు ఉపాధ్యక్షునిగా యేకగ్రీవముగా యెన్నుకొనిరి.

### కర్నూలు ధరల నిర్ణయ సంఘం

కర్నూలు, మార్చి 11:—

కర్నూలు తాలూకా ధరల నిర్ణయ సలహాసంఘముయొక్క సమావేశము రివిన్యూ డివిషనల్ ఆఫీసరు శ్రీ టి. ప్రభాకరరావు నాయుడుగారి అధ్యక్షతను జరిగెను. ముఖ్యముగా పాటకజనులకు కావలసిన సజ్జలు, రాగులు దొరకనందున వగచుచు నైజాము రాష్ట్రమునుండి 100 పళ్లు రూ 18-12-0 వంతున హైదరాబాదులో విక్రయింపబడుచున్న సజ్జలు యీ జిల్లాకుకూడ తెచ్చుటకును, యీ విషయమై ప్రభుత్వముద్వారా నైజాము ప్రభుత్వమువారిని కోరుటకును తీర్మానించిరి. (స్వ. వి)

## భీమవరంలో తనిఖీ

మార్చి 10:—భీమవరం డిప్యూటీ కలెక్టరుగారైన శ్రీ ఐ. వి. శేషగిరిరావు నాయుడుగారు తహసీల్దారుగారైన శ్రీ సి. సూర్యారావు నాయుడు, పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ. బి. వీరాస్వామి నాయుడుగార్ల సహాయముతో, భీమవరంలో ఆహార పదార్థముల ధరలు నిర్ణీతధరలకు అమ్ముతున్నదీ లేనిదీ తనిఖీచేయు నిమిత్తమై గ్రామములోని దుకాణములన్నూ, ప్రతి బుధవారము జరుగు పెద్ద సంతనుజూచిరి. ఇటీవల వర్తకులు హద్దు లేకుండా ధరలను పెంచి, ప్రజలను గడ్డిపరచిన సందర్భము శ్రీ కలెక్టరుగారు తెలిసికొని వర్తకు లందరకూ, నిర్ణీతధరకు మించి అమ్మినా, సరుకు ఉండగా లేదనిచెప్పినా, తగినచర్య తీసుకుంటామనే విషయము వారికి తెలియజేసిరి ఇప్పుడు వర్తకులు సరుకుల అమ్మకం నిర్ణీత ధరలకు అమ్ముచున్నారు గాని చింతపండు, మిర్చి, బెల్లం, పప్పు ధాన్యములు చాలా స్వల్పమొత్తముగా అంటే, ఒక పెద్దకుటుంబానికి, ఒకరోజుకు కూడ చాలీచాలని మొత్తముగా సరుకుల నమ్ముచున్నారు. కాని నిరుపేదజనులు కూలివాలిచే జీవనము చేయువారలకుమాత్రము ఈ ధరలు మిక్కిలి అనుకూలముగ ఉన్నందుకు వారు సంతసించుచున్నారు.

### లైసెన్సులేక అమ్మినందుకు శిక్ష

భీమవరం, మార్చి 10:—

భీమవరం సబుడివిజనల్ మేజస్ట్రేటుగారైన శ్రీ ఐ. వి. శేషగిరిరావునాయుడుగారు, పెంటపాడు వాస్తవ్యులు శ్రీ సత్యం అనే ఆయనకు ఒకనెల శిక్షయున్నూ, వంద రూపాయిలు జరిమానాయున్నూ విధించినారు. జరిమానా చెల్లించని పక్షములో మరొకవారము శిక్ష అనుభవించవలసినట్లు తీర్పుచెప్పిరి. ధాన్యపుకంట్రోలు ఆర్డరుకు భిన్నముగా లైసెన్సులేకుండా గూడవరంలో ఎనిమిది బస్తాల పెసలబస్తాలు అమ్మినందుకు వారిపై ఛిఛెన్సునట్టను క్రింద కేసు పెట్టబడినది

ధాన్యం అమ్మకపు లైసెన్సులేకుండా 49 బస్తాల ధాన్యము అమ్మకము చేసినందుకు యస్. అప్పారావు అనే ఆయనకు భీమవరం సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారు 45 రోజుల శిక్ష నాలుగువందల రూపాయిల జరిమానా విధించిరి.

# ఆంధ్రమహాసభ-రాజకీయాలు

## సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి

సత్తెనపల్లినుండి శ్రీ వాటిలాల గోపాలకృష్ణయ్యగారి రిట్లు వ్రాస్తున్నారు:—

సర్ విజయగారు రిచ్చిన స్టేటుమెంట్లు, ఆంధ్రమహాసభకారు ఆంధ్రజాతి గౌరవాన్ని ప్రతిష్ఠను ఎన్నో రెట్లు అధికపరచిరి. ప్రపంచ స్వతంత్రోద్యమంలో భారతదేశ స్వాతంత్ర్యము ఏవిధంగా అంతర్భాగం అయివున్నదో ఆవిధంగానే ఇండియాకు స్వాతంత్రోద్యమంలో ఆంధ్రరాష్ట్రసమస్య కూడా అంతర్భాగమే! ఆంధ్రమహాసభ - కార్యవర్గం వెంటనే సమావేశమై తన సమయోచితనిర్ణయం గావించుగాక. సర్ విజయనాయకత్వాన ఆంధ్రమహాసభ జీవవంతమైన సంస్థగ, ఆంధ్రజాతి జీవనమును నిల్పుగాక. సాహసించుటతో సంతృప్తిపడక దీర్ఘదృష్టితో సమయస్ఫూర్తితో కార్యవిధాన మరయుదురని ఆశించుచున్నాను.

## సత్తెనపల్లి తాలూకా కిసాన్ సంఘం

సత్తెనపల్లి, మార్చి 10:—

సత్తెనపల్లి తాలూకా కిసాన్‌సంఘ సాధారణసభ్యుల సమావేశం జిల్లాసంఘ ప్రతినిధి కామ్రేడ్ వానిరెడ్డినారాయణరావు అధ్యక్షతను సత్తెనపల్లిలో తెప్పసంఘకార్యాలయములో మార్చి 9 వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరిగెను. 20 మంది సభ్యులు హాజరైరి.

ఈక్రింది తాలూకా కార్యవర్గమును ఎన్నుకొనిరి. చాట్ల గురవరాజు, అధ్యక్షుడు, దర్శి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు, మోర్తల అమరారెడ్డి, ప్రధానకార్యదర్శి, గద్దె పకీరయ్య, సహాయకార్యదర్శి, పల్లి కోటిరెడ్డి (లంకెలకూరపాడు), తిప్పారెడ్డి జయరామిరెడ్డి (ఫిరంగిపురం), రాచిపాటి పుట్టయ్య (మాదల). పువ్వాడ వెంకటేశ్వర్లు (జలాల్‌పురం), మల్లాది వెంకటేశ్వర్లు (తాళ్లూరు) వీరు కార్యవర్గసభ్యులు. (స్వ. వి.)

## బెజవాడ వశువ్రదర్శనము

మార్చి 13:— ఆరవ భారతదేశ పశుప్రదర్శనము ముగిసెను. ఈ ప్రదర్శనమునందు పాల్గొన్నవారికి మంచి పశువులు తెచ్చినందుకుగాను సుమారు నూరు బహుమతులు పంచిపెట్టబడెను. అందు వచ్చిన పశువులలోనికల్ల మంచి పశువులను తెచ్చినందులకుగాను కరవదికాపురస్తుడు పోలవరపు కోటయ్యగారికి నూటపదహార్లు బహుమతి ఇవ్వబడెను. మిగతా బహుమతులలో ప్రతిదానిలోను చల్లపల్లిమున్సైఫులరాజాగారు లాంగవర్నమెంటు పశువులవారు పొందిరి. వీరి-తరువాత పుప్పలపాటి వెంకట్రామరాజుగారు పొందిరి. అన్నిటిలోకి ముర్రాజాతి పశువులకి ఎక్కువగా బహుమతులువచ్చెను. (స్వ. వి.)

## శ్రీ ఆంజనేయస్వామికి వెండికవచం

నరసాపురం, మార్చి 13:—

నరసాపురములో శ్రీ కేశవస్వామి, యెంకెటమానాన్ స్వామివారల ఆలయముల యెదుట వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామివారికి వీరవాసరం రైలుస్టేషనులో అసిస్టాంటు స్టేషనుమాష్టరుగానున్న శ్రీ కళానిధి అప్పాజీరావుగారిచే సుమారు ఆరువందల రూపాయలు కిమ్మతుచేసే రజితకవచం శుభద్వారము వెండిచామరములు, మకరతోరణము మొదలగునవి సమర్పింపబడుటయేగాక శ్రీ స్వామివారికి నిత్యపూజాభిషేకములున్ను ధూపదీప నైవేద్యాదులు శాశ్వతముగా జేయుటకు తన యేర్పాటులున్నూ గావింపబడినవని తెలుపుటకు సంతసించుచున్నాను.

## తాడిపత్రిలో నిషేధింపబడిన కరపత్రములనైసోడా

తాడిపత్రి, మార్చి 13:—

ఈ దినం పోలీసు సర్కిల్‌లోయిన స్పెక్టరు, సబుయిన స్పెక్టరు శ్రీ చన్నంపల్లె వెంకటరంగాచార్యులగారి యింటిని నిషేధింపబడిన కరపత్రములనై సోడా చేసినారు. అట్టివి ఏవి వారి యింటిలో దొరికినట్టులేదు. శ్రీ చన్నంపల్లె వెంకటరంగాచార్యులు 'హిందూ' 'ఆంధ్రపత్రిక'లకు విలేఖరులుగా నున్నారు. (స్వ. వి.)

## నిరశనదీక్ష ముగింపు

మహాత్మాగాంధిగారి నిరశనవ్రత దీక్ష నిర్విఘ్నంగా ముగిసినందులకుగాను రాజమండ్రి, నంద్యాల, హిందూపురం, కాకినాడ, దొండపాడు, నరసాపూరులలో అన్నదానములు, సభలు, ప్రార్థనలు జరుపబడినవి.

# గోదావరి డెల్టా రైతుల యిబ్బందులు

శ్రీ నరసింహదేవర నన్యనారాయణ

గోదావరి డెల్టాలో ప్రథమ పంటకు 10 లక్షల యకరముల భూమి సాగవుతున్నది. ఇందులో ధవళేశ్వరమువద్దనుంచి వెలువడిన కాలువలద్వారా 2½ లక్షల యకరములు సాగగును. బొబ్బర్లంకనుంచి వెలువడిన కాలువల ద్వారా లక్షోడెబ్బదియైదు వేల యకరములు సాగగును. విరుఖేశ్వరము మొగనుంచి వెలువడిన కాలువలద్వారా 4½ లక్షల యకరములు సాగగును. ధవళేశ్వరము మొగను తూర్పు గోదావరి డెల్టాయనియు, బొబ్బర్లంక మొగను సెంట్రలు డెల్టాయనియు, విరుఖేశ్వరము మొగను పడమటి డెల్టాయని పిలవబడెను. ప్రథమ పంటసాగుబడికి గోదావరినది పుష్కలముగా ప్రవహించు చుండును గాన, నీటి యెద్దడి లేకుండగ సాగగును. రెండవపంటకు సాగుబడిరోజులలో నీరు తగినంత కనుబడినను మార్చి యేప్రియలు నెలల్లో గోదావరినదిలో నీరు యెండిపోయి దిబ్బలు తేలును. ప్రవాహము తగ్గిపోవును. ఆనకట్ట కట్టి దాదాపు వందసంవత్సరములనుచున్నది. ఏనాటికా ఆనకట్టుపైన దిబ్బలు పెరిగి లంకలువేసి నదీ గర్భము పూడిపోవుచున్నది. ఇది సహజము, దీనికితోడు రాజమండ్రి వద్ద కట్టబడిన రైల్వే బ్రిడ్జి ప్రవాహమున కడ్డగుటచే ఆనకట్టుపై యిసుకతిన్నెలు మిక్కుటముగ పెరిగిపోవుటచే నదీ గర్భము మెరకగుచుండుటచే తగినంత నీరు ఆనకట్టపై నిలువక వేసవికాలము వచ్చు సరికి కాలువలలో నీటిసప్లయి యగుటలేదు. ఈ రైల్వే బ్రిడ్జి ఆనకట్ట దిగువను మార్చికట్టమని యిదివరలో జరిపిన ఆందోళనమంతయు యరణ్యరోదనమైనది. ఇంతవరకు బర్మా బియ్యము దిగుమతియగుచుండేటి, దేశములో రెండవపంట అంతగా పండకపోయినా లెక్కలేకపోయేది. ఇప్పుడు దేశములోని ప్రజలకు బర్మా పరరాజులపాలగుటచే బియ్యము రవాణా నిలిచిపోవుటచే, దేశములోని పంటే ఆధారమైనది. ప్రభుత్వమువారు, ప్రజలు దేశములో యెక్కువ పంట పండించవలెనని ఆప్తి హెచ్చినది. పండించకపోతే భుక్తికేలేదు. ప్రథమపంట కళ్లాలలోనే అమ్ముడైపోయింది ఈ వాండాల్ల పుర్లలోను, సాహుకార్ల గుడుల్లోను యేమైనా ధాన్యము మిగిలియున్నా యేమోగాని పండించిన రైతుదగ్గరగాని, ఊడ్చి, కోసి, కైలుచేసిన, కూలినాలి జనమువద్దగాని గిద్దెడు ధాన్యములేదు. ఏ దినమున కాదినము రైతు, కూలిజనము అంగడిలో కొనుక్కోవలసినదే గాని గత్యంతరము కనబడుటలేదు. రోజురోజూ ధరలు పెరిగిపోవుచున్నవి. ధరలు మందము రోజులలో 2½ రూపాయిలు అమ్మిన బస్తాధాన్యము నేడు 10 రూపాయిలు మించినది. పదిరూపాయిలకి చెల్లెడు బియ్యము బస్తా నేడు పాతికరూపాయి లైనది. ఇక 2 నెలలు గడచిన యీపాటి పంటదినులు దేశములో కనబడే ఆస్కారములేదు. రెండవ పంట గోదావరిడెల్టాలో 4 లక్షల ఎకరము లుండును. ప్రథమ పంటలో సగమైనను యుండదు. ఈ రెండవ పంట మొదటి పంటవలె స్థిరముగా పండుననే ఆస్కారము లేదు. గోదావరినదిలో నీళ్లుండవలెను. ఎండవేడిమిచే రోజురోజూ గోదావరి నది కృశించి యింకిపోవుచుండును. ఉన్న నీళ్లయినా పొలములలోనికి ప్రవహించుటకు డెల్టా ఉద్యోగస్తుల దయాపర్యభిక్షముపై ఆధారపడియున్నది. నైవేద్యము అరగించినగాని దేవుడైనా ప్రసన్నుడుగాడు. డెల్టాలో డి. పి. డబ్లియూ యుద్యోగులే రైతులకు దేవుళ్లు. ఈ దేవుళ్లు ప్రసన్నులైతేనే రెండవపంట పండును. వియ్యి దేవుళ్లకు మ్రొక్కుకుంటేనే గాని తుచుముట్టదు. డెల్టా లాస్కరునకు నైవేద్యము ముట్టకపోయినా, దేవుడు వరమిచ్చినా, పూజారికి యిష్టములేనిచో, పని జరగనట్లు, అంతా ఆగిపోవలసినదే. వరుణదేవుణ్ణి మెప్పించి వారు శాస్త్రబద్ధముగా ప్రసన్నుడు చేసుకొనగలముగాని యీ కలియుగ వరుణదేవుళ్ళని మెప్పించడము సాధ్యముగాకున్నది. వేలకొలది కోట్లకొలది ప్రజాసామాన్యము తిండిలేక మాడిపోతూంటే, దేవుడిచ్చిన నీటిని తగిన కట్టుబాటు చేసి, అందరకూ అవకాశము కలుగునట్లు తోడ్పడి ఎక్కువ పంట పండించే ఆస్కారము కలుగజేయుటకు మారు అడుగడుగునకు ఆటంకములు కలుగజేసి ముద్దముద్దకు బిస్మిల్లా అనుచుండుటచే రైతులగోల హెచ్చిపోవుచున్నది. ఇది అరికట్టే దాతలేదు. అరుసుకొద్దీ నైవేద్యము హెచ్చుకావలెను. గోదావరిలో పుష్కలముగా నీరుండిన యిన్ని యిబ్బందులుండవు. పైనుంచి వరుణదేవుడు ప్రసన్నుడైనా యిన్ని పాట్లుండవు. అయితే కష్టనష్టపడే రోజులుకావు. దేవుడు ప్రసన్నుడుకాకపోయినా, ఐహికదేవుళ్లు ప్రసన్నులైతే లోటురాగు. ఇందుకు ప్రభుత్వమువారు తలచుకుంటే కొంత యీ తరుణములో రైతులగోల ఆపవచ్చును. ఇందుకు చేయతగినపని ఒకటేకలదు. అన్నమట్టుకు గోదావరిలోని నీరు కాలువలలోనికి చేరులకు ప్రభుత్వమువారు వెంటనే ఒకలక్ష రూపాయిలు ఖర్చుపరచి గోదావరిలో తాత్కాలికముగా నీటికాలువలు త్రవ్వించిన యీ ప్రవాహము కాలువలలోపడి పంటలకు లోటు లేకుండా యుండకలదు. రైతు యొకరము నకు 50 రూపాయలు రెండవపంటకు పెట్టుబడిపెట్టును. దానా పాయిని నూరురూపాయిలు రైతునకు లాభము వచ్చును. ఈ డెల్టాలో నాలుగుకోట్ల రూపాయిల రెండవ పంట నిరాఘాటముగా పండించగలదు. అట్లయిన యీ గోదావరి డెల్టాలో లక్షల బస్తాలధాన్యము పండగలదు. ఈ సంవత్సరము నీటిఇబ్బడి అప్పుడే వచ్చినది. ఇంకను నెలా 20 రోజులు గడువవలసి యున్నది. ఈ తరుణమున ప్రభుత్వమువారు ఒక లక్షరూపాయిలు ఖరుచెట్టిన 50 లక్షల బస్తాల ధాన్యము పంట గోదావరి జిల్లాలో నిరాఘాటముగా పండగలదు. ధవళేశ్వరము మొగ, బొబ్బర్లంక మొగ బాగా మూసిపోయి కాలువలలోనికి నీరు గొరుచుండుటలేదు. విరుఖేశ్వరము మొగకూడ తవ్వవలసిన పరిస్థితు లేర్పడినవి. ఈ తరుణములో ప్రజాసామాన్యమునకు భుక్తికి ఆస్కారము లేనందున వంటనే ప్రభుత్వమువారికి గోదావరి డెల్టాపరిస్థితులు ఎరుకపరచి గోదావరి జలము వృథాపోకుండగా కాలువలకు ఎరమలు సాగుబడి సస్యము నిలువునా ఎండిపోకుండా కాపాడుట అవశ్యకర్తవ్యము. ఒకకోటి బస్తాల బియ్యము మనరాజధానిలో లోటువచ్చునని అంచనా వేయబడినది. ఈ రెండవ పంట సంచిపోకుండక రైతుప్రజలుకూడ లోటు లేకుండ జీవించుటకు ప్రభుత్వమువారు యీతరుణములో ఒక లక్ష రూపాయిలు వెచ్చించి యీ కాలువలు త్రవ్వించిన మహోపకారము కాగలదు.




("చార్‌మినార్" రెస్యులేటరు)

# 'చార్‌మినార్'

10" తెల్లని డయల్, అరబిక్ అంకెలు గల దేవదారు కేసులో, ఇత్తడి బెజిల్. గంటలు, అరగంటలు కొట్టును. చారాని (కొకసారి) బీగము యివ్వవలసిన గోడగడియారం

10 సంవత్సరాల గ్యారంటీతో కొనండి.
రూ 45 లు.

జలాల్ అండ్ సన్సు
హెడ్ఆఫీసు:—46 (ఎ), రతన్‌బజారు, మద్రాసు.
బ్రాంచీలు: ఆబిడ్‌రోడ్డు, హైదరాబాదు దక్కన్, పాంటురోడ్డు, మద్రాసు.



# సౌత్ ఇండియా

కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

పోస్టుబాక్సు 182 మద్రాసు.

ప్రెసిడెంటు: శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజుగారు, ఎం. ఎల్. ఎ.,

విశేష లక్షణాలు

ప్రభుత్వము కంట్రోలు, ఆడిటు, సమర్థులగు కో-ఆపరేటర్ల మరియు మేనేజిమెంటు.
కేవలం పాలసీదారుల సంస్థ, యెక్కువ రిజర్వులు.

జీవితఫండు రు. 10 లక్షలకు మించినది.

ఆకర్షణీయమైన ఏజన్సీ షరతులు: వివరాలకు వ్రాసుకొనండి:—
బి. వెంకటాచలం,
ఎం. యే., బి. యల్., సెక్రటరీ.



# ప్రకటన

ప్రస్తుత కాలపరిస్థితులననుసరించి బంగారము, వెండి, పాదరసము, ఇంగిలీకము, మొదలగు సరకుల ధరలు విపరీతముగా పెరుగుటవలన 1943 సం॥ మార్చి 10-వ తేదీ నుండి కొన్ని ఔషధములకు ధరలు హెచ్చుచేయ బడినవి. ఈ సంగతి మా కాతాదారులు గమనించ గోరుచున్నాము. క్రొత్తధరల జాబితాకు వ్రాసిన పంపబడును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.



# కల్ప ఔషధాలు

తప్పక గుణమిచ్చును

క్షయ, దగ్గు, అతిమూత్రము, పురాణ వ్యాధులకు బాగా పనిచేయును. పునర్యౌవనము చేకూర్చును.

స్వయంగా రూపొందించి లేక జాబువ్రాయుడి:—

కల్ప పండిట్ ఇ. శ్రీనివాసాచారి,
నాగేశ్వరరావురోడ్డు, త్యాగరాయనగరం, మద్రాసు.



బహిష్టు, గర్భము మొదలగునవి సైతము ఓ, ఓ, మాసములుగా ఆగిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటిక రిక్షద్దు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-9-0.

సంతాన నిరోధము "వర్షతి" గర్భస్రావంటిక రిక్షద్దు. గర్భధారణము, ఆరోగ్యమును, చెరకట నష్టము ప్రాణమును కలిగించుటయు, శాశ్వతముగా సంతానము కలుగకుండుట. రు. 3/- తొలి కలిగిన రు. 1-8-0. బ.పి. అ. 9. శ్రద్ధగల వారికి ప్రాయము

విరిగి— పంచి అల మొదలంటి. రు 2/- అ. పి. అ. 9 అ.

ఉబ్బసం వ్యాధికి "అస్థాల్" ప్రత్యక్షమైనది. ఖరీదు రు 2-8-0 బ. పి. ఛార్జి 9 అ.

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road (A.P.M.) Calcutta.


Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.